Volume V - Issue IX
September 2022

UESI

# విద్యార్థి తెలంగాణ వెలుగు



## తుఫానుల గుండా ప్రయాణం

# స్టెప్పింగ్ స్టోన్స్

1735సం॥లో స్థానిక అమెరికన్లకు సువార్త ప్రకటించాలనే ఆసక్తితో జాన్ వెస్లీ, ఛార్లెస్ వెస్లీలు ఇంగ్లండ్ నుండి అమెరికాకు బయలుదేరారు. ఆ ప్రయాణంలో ఓడ భయంకరమైన తుఫానును ఎదుర్కొంది. జాన్ వెస్లీ ఎంతో భయపడి తోటి బ్రిటీష్ ప్రయాణీకులతో కలిసి ప్రార్థించాడు. కొద్దిసేపటి తర్వాత, ఒక భారీ అల ఓడను చుట్టుముట్టడంతో క్యాబిన్‌లోకి నీరు ప్రవహించింది. బ్రిటీష్ ప్రయాణీకులందరూ భయంతో అరుస్తుండగా, అమెరికన్ ఇండియన్లకు బోధించడానికి అదే ఓడలోనే వెళ్తున్న జర్మన్ మోరావియన్‌ల గుంపు అస్సలు భయపడలేదని అతను గమనించాడు. మోరావియన్‌లు తుఫాను ఉన్నంత సేపు ప్రశాంతంగా పాడుతూనే ఉన్నారు. మహిళలు, పిల్లలు కూడా ధైర్యంగా కనిపించారు. మోరావియన్లలో ఒకనిని పిలిచి "మీకు భయం కలగలేదా!" అని జాన్ వెస్లీ అడిగాడు. "మాలో ఎవరం చావుకు భయపడడంలేదని" ఆ మోరావియన్ చెప్పాడు. తనకు లేనిది వారి వద్ద ఉన్నదేంటో జాన్ వెస్లీకి అర్థమైంది. అదే 'దేవునిపై సంపూర్ణ విశ్వాసం'.

నౌకాయానం చేసే నావికులకు తుఫానులు గూర్చిన విషయాలు ఎప్పుడూ ఆందోళన కలిగిస్తూనే ఉంటాయి. తమ ప్రయాణాల్లో తుఫాను ఎక్కడ, ఎంత బలంగా తాకుతుందో అంచనా వేయడం వారికి కష్టమే అయినా వారు అన్నిటికీ సిద్ధంగా ఉంటారు, ధైర్యంగా ఎదుర్కొంటారు. అబ్రహాము, దావీదు, యేసు శిష్యులు అందరూ తమ జీవితాల్లో తుఫానులను ఎదుర్కొన్నారు. వాటి ద్వారా ఎన్నో అమూల్యమైన ఆత్మీయ పాఠాల్ని నేర్చుకున్నారు.

మన విశ్వాస జీవితంలో కూడా అనేక తుఫానులను ఎదుర్కొంటామని యేసు చెప్పాడు (మత్తయి 7:25-27). జీవితం సాఫీగా సాగిపోయే నావలాంటిది కాదు. కొన్నిసార్లు తుఫానులాంటి కఠినమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. విశ్వాసం ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అయితే జీవితంలో శోధనలు, బాధలు, శ్రమలు, కఠినమైన పరిస్థితులు వచ్చినప్పుడే మన విశ్వాస స్థాయి, వాటికి మనం ఎలా స్పందిస్తామో తెలుస్తుంది. అయితే వీటిలో మన స్పందన క్రైస్తవేతరుల కంటే భిన్నంగా ఉండాలి. ఎందుకంటే, మనకెదురయ్యే తుఫానులలో దేవుని మీద కాకుండా మనపై, వ్యక్తులపై ఆధారపడినట్లయితే, అవిశ్వాసులు, అల్ప విశ్వాసులు భయపడినట్లే మనం కూడా భయపడతాం. దిక్కుతోచని స్థితిలో ఉండిపోతాం. గనుక మనకు ఇలాంటి పరిస్థితుల్లో దేవుడు మనకు సహాయం చేస్తాడని నమ్మాలి. విశ్వాసం అనేది ఒక ఫీలింగ్ కాదు. దేవుడు చెప్పిన మాటలకు, మానవుని సంపూర్ణ విధేయత. పరిస్థితులు ఏమైనా, పర్యవసానాలు ఎంత భయంకరంగా కన్పించినా దేవుని, ఆయన మాటను నమ్మి దాని ప్రకారం కార్యోన్ముఖుడు కావడమే బైబిల్ విశ్వాసం.

కొన్నిసార్లు మంచి వ్యక్తులకు చెడు ఎందుకు జరుగుతుందో మనకు అర్థం కానప్పటికీ, దేవుని బట్టి మనం నిశ్చింతగా ఉండాలి. దేవుడు ప్రతి వ్యక్తి జీవితానికి ఒక ప్రణాళికను కలిగియున్నాడు. మనం 'ఆయనపై సంపూర్ణ విశ్వాసాన్ని' ఉంచితే దేవుడు పరిస్థితులను మనకు అనుకూలంగా మార్చి తుఫానులను అణిచివేస్తాడు, లేదా మోరావియన్‌ల వలె తుఫానుల్లో కూడా ప్రశాంతంగా, భయంలేకుండా ఉండే జీవితాన్ని ఇస్తాడు. అయితే మనము ప్రతి పరిస్థితిలో యేసు మీద నుండి మన దృష్టిని మరల్చకూడదు.

నీకు విశ్వాసం ఉందా లేదా అన్నది కాదు ప్రశ్న. జీవిత తుఫానులు, క్లిష్టమైన పరిస్థితులు వస్తాయా లేదా అన్నది కాదు ప్రశ్న. ఇవి ఎదురైనప్పుడు వీటన్నిటిని తట్టుకొని నిలబడగలిగే 'సంపూర్ణ విశ్వాసం' దేవునిపై ఉన్నదా లేదా అన్నదే ప్రశ్న.

"తుఫానులనేవి మనలను మన గమ్యానికి చేర్చే స్టెప్పింగ్ స్టోన్స్ లాంటివి తప్ప మరేమీ కాదు" అని జాన్ హాగే అనే భక్తుడు అన్నాడు. కొన్నిసార్లు దేవుడు మనలను "ప్రతికూలతలనే విశ్వవిద్యాలయం" లో ఉంచితే గాని మనం దేవుని విశ్వసించడం, ఆయనపై సంపూర్ణంగా ఆధారపడడం నేర్చుకోం. ఇలాంటి పరిస్థితుల ద్వారానే ఆయన చేతిలో మలచబడి వాటి నుండి దేవుడు మనలను బయటకు ఎలా తీసుకురాగలడో కూడా కనుగొంటాం. జీవితంలో టెస్ట్‌లు, టెంపెస్ట్‌లు ఎదుర్కొని గెలిస్తేనే టెస్టిమోని ఉంటుంది.

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume V - Issue IX, Sep 2022
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| నిశ్చలంగా సాగిపో | 4 |
| దేవుడు కునకడు నిద్రపోడు | 6 |
| ప్రభువుతో ఒక రోజు | 9 |
| జార్జ్ ముల్లర్ | 12 |
| Prayer our lifeline | 17 |
| నడిపించు నా నావ | 19 |
| చిన్న కుమారుడు మరలా తప్పిపోయాడు | 21 |

**EDITORIAL BOARD**

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad

Litt.Dept.Secretary: Mr.T.Nani Babu, Hyderabad

**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

**UESI-TS Account Details**

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

**VV & LITERATURE Account Details**

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765
Note:This account is only for VV & Literature purchases

Themes for
Oct'22 - Digital life Vs Devotional life
Nov'22 - Thanksgiving

Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## QUOTE



**When the storms of life come upon us turning to violence won't help, but turning to God will.**

**- John R. Bryant**

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)
విద్యార్థులకు - రూ. 150/-
గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-

హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-



అవగాహన

# నిశ్చలంగా సాగిపో...

– భానుశ్రీ & జయబాబు

## తుఫానులు పలురకాలు

**ఈ** మధ్యకాలంలో తుఫాను గురించి మనం తరచుగా వింటున్నాం. పైగా తుఫానులకు పేర్లు కూడా పెడుతున్నారు. సైన్స్ ప్రకారం సముద్రంలో అల్పపీడనం వాయుగుండంగా మారి సముద్రపు అలలు, ఆటుపోట్లు వల్ల భారీ వర్షాలు, తుఫానులు వస్తున్నాయని అందరికి తెలుసు.

అయితే కీర్తన 135:7 ప్రకారం, “భూదిగంతముల నుండి ఆవిరి లేవజేయువాడు ఆయనే. వాన కురియునట్లు మెరుపు పుట్టించువాడు ఆయనే తన నిధులలోనుండి గాలిని ఆయన బయలువెళ్లజేయును” అనే చదువుతాం. “అగ్ని, వడగండ్లారా, హిమమా, ఆవిరీ, ఆయన ఆజ్ఞను నెరవేర్చు తుపానూ యెహోవాను స్తుతించుడని” కీర్తనాకారుడు చెప్పాడు (కీర్తనలు 148:8). పాత నిబంధన, క్రొత్త నిబంధనలలో దేవుడు ఆయా సమయాలలో తన ఉద్దేశాలు నెరవేర్చుటకు తుఫానులను కలుగజేసినట్లు చూస్తాం. ఈ తుఫానులు ఆయన కలుగ చేస్తేనే సంభవిస్తాయి.

యోబు, యోనా, క్రొత్త నిబంధనలో శిష్యులు, పౌలు వీళ్లంతా తుఫాను అనుభవాల గుండా వెళ్ళినవారే. తుఫాను లేదా తుఫాను లాంటి ఉక్కిరి బిక్కిరి చేసే పరిస్థితులు ఎందుకు వచ్చినవో తుఫానును ఎదుర్కొంటున్న వారికి కొన్నిసార్లు అర్థం కాదు, కొన్నిసార్లు స్పష్టంగా కూడా తెలిసి ఉండవచ్చు. “ఆయన ఆలకింపక పెనుగాలి చేత నన్ను నలుగగొట్టు చున్నాడు. నిర్నిమిత్తముగా నా గాయములను విస్తరింపజేయు చున్నాడు. ఆయన నన్ను ఊపిరి తీయనీయ్యడు, చేదైనవాటిని నాకు తినిపించును” (యోబు 9:17-18). యోబు గ్రంథం చదువుతున్న మనకు కారణం తెలుసు గాని యోబుకు తెలియదు. యోనాకైతే తాను దేవుని నుంచి దూరంగా పారిపోతున్న దానిని బట్టి తుఫాను సంభవించినట్లుగా ఒప్పు కొంటున్నాడు. “నన్నుబట్టియే యీ గొప్పతుపాను మీ మీదికివచ్చెనని నాకు తెలిసియున్నది” అని చెప్పాడు (యోనా 1:12). ఐగుప్తు దేశంలో సంభవించిన పది తెగుళ్ళలో ఒకటి వడగండ్ల తుఫాను. ఇట్టి తుఫానులలో దేవుని ప్రజలు నిశ్చలంగా సాగిపోవుట సాధ్యమేనా?

## వ్యక్తుల జీవితంలో తుఫానులు ఎందుకు వస్తాయి?

ప్రతివారి జీవితంలో వారికి సంభవించిన తుఫానుల వల్ల ఒక క్రొత్త కోణంలో దేవుని అర్థం చేసుకోవడానికి, ఆయనను గూర్చిన ప్రత్యక్షత కలగడానికి తుఫానులు రావచ్చు.

### యోబు

యోబు నేను నిర్దోషిగా ఉండడం వలన ఏమి లాభం. నీవు నన్ను నిర్దోషిగా ఎంచవనే సంగతి నేను నిశ్చయంగా ఎరిగి ఉన్నాను అంటూ నిష్ఠూరంగా మాట్లాడాడు. గానీ చివరకు దేవుని ఉద్దేశించి “నీవు సమస్త క్రియలు చేయగలవనియు నీవు ఉద్దేశించిన ఏదియు నిష్ఫలం కాలేదనియు నేను ఇప్పుడు తెలుసుకొనియున్నాను” అని అంటాడు (యోబు 42:2).

**యోనా**

యోనాకు చేప కడుపులోకి చేరే వరకు ప్రార్థన చేయలని కూడా అనిపించలేదు. నన్ను ఎత్తి పడేయండి అని చనిపోవడానికైనా ఇష్టపడ్డాడుగాని నేను ప్రార్థన చేస్తాను, తుఫాను ఆగిపోతుందని అనలేదు. దేవుడు యోనాకు కొన్ని విషయాలు నేర్పించడానికి అట్టి పరిస్థితులు కల్పించాడని మనకు తెలుస్తుంది. అంతేకాదు, ఆ ఓడలో ఉన్నవారందరు యోనా దేవుడు ఎంత గొప్పవాడో తెలుసుకొని ఆయనకు బలులు అర్పించి, ఆయనకు మ్రొక్కుబడులు చేయడం చూస్తాం.

**ఐగుప్తీయులు**

ఐగుప్తులో ఫరో కఠినత్వం, ప్రజల పాపాన్ని బట్టి ఐగుప్తు దేశమందంతట దేవుడు కురిపించిన వడగండ్లు ఎంతో నష్టాన్ని కలిగించాయి. కాని ఇశ్రాయేలీయులున్న గోషెను దేశములో మాత్రం వడగండ్లు పడలేదు (నిర్గమ 9:25,26)

**శిష్యులు**

క్రొత్త నిబంధనలో శిష్యులు దోనెలో అద్దరికి వెళ్ళేటప్పుడు ఎదురైనా తుఫానుకు దోనే మునిగి పోతుందేమో, "ఇక మేము చనిపోతున్నాం, నీకు చింత లేదా" అని ప్రభువుని అడిగి, ఆయన గాలిని గద్దించి సముద్రమును నిమ్మళింపజేసినప్పుడు క్రీస్తు దైవత్వాన్ని వారు గుర్తించారు. గాలి, సముద్రం ఈయనకు లోబడుచున్నవని, ఈయన ఎవరో అని ఆశ్చర్యపడినట్లు చూస్తాం. "మీరెందుకు భయపడుతున్నారు? మీరింకను నమ్మిక లేకయు ఉన్నారా? అని ప్రభువు వారిని ప్రశ్నించాడు (మార్కు 4:35-41). ప్రభువును నమ్ము తున్నాం, మేము విశ్వాసులమే అంటాం కానీ పరిస్థితులు తారుమారు అవుతున్నప్పుడు ఆయన ఉనికి, శక్తిని గుర్తించలేని వారంగా ఉంటున్నామేమో! ఆయన సార్వభౌమాధికారమును గుర్తించుటకు కొన్ని సార్లు తుఫాను అనుభవాలు మన జీవితంలో అనుమతిస్తాడు.

**పేతురు**

మరియొక సందర్భంలో రాత్రివేళ దోనెలో శిష్యులు మాత్రమే వెళ్తున్నప్పుడు ఎదురైనా తుఫాను శిష్యుల జీవితంలో మరిముఖ్యంగా పేతురు జీవితంలో ఒక గొప్ప అనుభవంగా చూడగలం. ప్రభువు వలె పేతురు కూడా నీళ్ళపైనా నడిచిన అనుభవం. ఈ సంఘటన ద్వారా శిష్యులు యేసు ప్రభువు నిజంగా దేవుని కుమారుడని ఆయనకు మ్రొక్కడం చూస్తాం (మత్తయి 14:22-33).

**పౌలు**

పౌలు ప్రయాణంలో ఓడ బ్రద్దలైన సంఘటన. అక్కడ పౌలు ముందుగానే వారిని హెచ్చరిస్తాడు. ఈ ప్రయాణం సరకులకు, ఓడకు మాత్రమే కాదు, మన ప్రాణాలకు కూడా ప్రమాదమని చెప్పిన కూడా శతాధిపతి పౌలు చెప్పింది కాక నావికుడు, ఓడ యజమాని చెప్పింది విని ముందుకు వెళ్ళారు. కొన్నిసార్లు దైవజనులు మనకేదైనా హెచ్చరికలు, సలహాలు ఇచ్చినప్పుడు వినగల చెవి ఉంటే మంచిది. ఓడ బ్రద్దలైన సందర్భంలో అందరూ నశించిపోవలసిన వాళ్లే గాని దేవుడు పౌలును కైసరు ఎదుట నిలువబెట్టాలని అతన్ని, అతని నిమిత్తం ఆ ఓడలోని 276 మందిని ప్రాణాలతో ఉంచినట్లుగా, ఖైదీలందరిని రక్షించినట్లుగా చూడగలం. నశించిపోయే పరిస్థితులు మనకు ఎదురైనా దేవుడు మనల్ని సజీవంగా ఉంచాడంటే మనపట్ల ఆయనకు ప్రత్యేకమైన ఉద్దేశం ఉన్నట్లుగా మనం గ్రహించాలి.

**అంతిమ లక్ష్యం**

తుఫాను లాంటి పెనుగాలులు, భీతి పుట్టించే స్థితిగతులు మన జీవితంలో సంభవించినప్పుడు దేవుడు మనల్ని ఒక క్రొత్త అనుభవంలోనికి, నూతన ప్రత్యక్షతలోనికి నడిపిస్తాడని ధైర్యం కలిగియుంటూ మనల్ని మనం ప్రభువుకు సమర్పించుకుందాం. పరిస్థితులకు భయపడి పేతురు లాగా మునిగిపోకుండా అల్ప విశ్వాసంలో నుండి బలమైన విశ్వాసంలోనికి ఎదుగుదాం. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో దేవుడు చిత్తం మేరకు కొంత మంది ప్రాణాలు కోల్పోయినప్పటికీ, తుఫానులలో దేవుని మీద ఆనుకొని నిశ్చలంగా ముందుకు సాగిపోవడం సాధ్యమేనని పై ఉదాహరణలే తార్కాణం.

తుఫానులు గందరగోళం, అపారమైన నష్టాన్ని కలిగించినప్పటికీ, తరువాత కాలుష్యమంతా పోయి స్వచ్ఛమైన గాలి మనకు లభిస్తుంది. అలాగే మన జీవితంలో కూడా కష్టాలు వచ్చినప్పుడు దేవుడు మనలోని మలినాలు తొలగించి శుద్ధులుగా చేస్తాడు. తుఫానులాంటి కష్టాలలో మనం దేవునికి దగ్గరగా వెళ్ళినంతగా మాములు సమయాలలో వెళ్ళం.

**భానుశ్రీ & జయబాబు** (సీనియర్ డిజియం ఇన్ స్మైలాక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్), గ్రాడ్యుయేట్ ఫ్యామిలీ, సనత్ నగర్



# దేవుడు కునకడు నిద్రపోడు

**– సుదర్శన్ రిక్క**

"కొండలతట్టు నా కన్ను లెత్తుచున్నాను. నాకు సహాయము ఎక్కడనుండి వచ్చును? నాకు సహాయం భూమ్యాకాశములను సృజించిన వానినుండే" అని కీర్తనాకారుడు చెప్పాడు. అలసిపోయిన జీవితాలకు 121వ కీర్తన ధైర్యాన్ని ఇచ్చేదిగా ఉంది. ఈ కీర్తనలో దేవుని యొక్క పాత్రలను చూస్తాం.

**1. దేవుడు సహాయం చేయడానికి సమర్థుడు (1వ)**

మనకు సహయం, "ఆకాశమును, భూమిని సృజించిన దేవుని నుండి" అని కీర్తనాకారుడు చెప్పాడు. దేవుడు ఏమైనా చేయగలడు. దేవుడు సామర్థ్యం గలవాడు. అయితే, దేవుడు ఆచరణాత్మకంగా మనకు ఏలా సహాయం చేస్తాడు? అతీంద్రియ సహాయం. పరిశుద్ధాత్మ మధ్యవర్తిత్వం నుండి వస్తుంది. బలహీనమైన సమయంలో మనలను నమ్మకంగా సహించమని ఆయన ప్రార్థిస్తున్నాడు (రోమా 8:26–27).

**2. దేవుడు శాశ్వతంగా మేల్కొని ఉన్నాడు (3, 4వ)**

దేవుడు ఎప్పుడూ నిద్రపోడు. ఆయన ఎప్పటికీ అప్రమత్తంగా ఉండే దేవుడు. "రాత్రుళ్ళు కనీసం ఏడు లేదా అంతకంటే ఎక్కువ నిద్రించాలని" సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సిడిసి) సిఫార్సు చేస్తుంది. కాని చిన్నపిల్లలు తల్లిదండ్రులు ఏడు గంటల నిరంతర నిద్రపోవడమనేది ఒక కల మాత్రమే.

కాని నిన్ను కాపాడువాడు కునకుడు నిద్రపోడు. ఆయన మన జీవితాంతం మరియు నిత్యత్వంలో కూడా ప్రతిరోజు ప్రతి నిమిషం నిద్రపోకుండా అందుబాటులో ఉంటాడు. మనకు, మన శరీరాలకు విశ్రాంతి అవసరం కాని ఆయనకు అవసరం లేదు (యెషయా 40:28).

మనం ఎంతో శ్రమించిన తరువాత విశ్రాంతి తీసుకుంటున్న కూడా ఆయన మన పనిని ఆశీర్వదిస్తాడని వాక్యంలో చూడొచ్చు. "ఆయన తన ప్రియులు నిద్రించుచుండగా ఆయన వారికిచ్చుచున్నాడు" (కీర్తన 127:2). దేవుడు మన నిమిత్తం ఎల్లప్పుడు మెలకువగా ఉంటాడు.

**3. దేవుడు ప్రాణాన్ని కాపాడతాడు (7వ)**

ఈ మాటలు మనకు ఎంతో ధైరాన్ని ఇస్తాయి. దేవుడు మన కాపలాదారు. తల్లిదండ్రులు రోజంత తమ పిల్లలు భౌతికంగా చూసుకొనే విధంగా, తండ్రియైన మన గొప్ప దేవుడు మనలను అన్ని అపాయలనుండి కాపాడతాడు (7వ). అంతేకాకుండా, ఆయన కుమారుడైన యేసు క్రీస్తు నిరంతర మధ్యవర్తిత్వం ద్వారా (రోమా 8:34) యేసు క్రీస్తు మరణం, పునరుత్థానం విశ్వాసముంచి,

పశ్చాత్తాపపడిన మనలను దేవుడు గొప్ప పాపం నుండి కాపాడాడు.

ప్రేమపూర్వకమైన క్రమశిక్షణ ద్వారా ప్రభువు మనలను పాపం మరియు శత్రువు బారి నుండి కాపాడుతాడు. పాపం, శత్రువు నుండి మాత్రమే కాదు గాని, ఆయన మీద ఆధారపడి అనుకొన్నప్పుడు ప్రతి ఒక్క ఇరుకు, ఇబ్బంది, శ్రమలలో నుండి కాపాడుతాడు.

దేవుడు మన జీవితాలల్లో కొన్నిసార్లు శ్రమలను అనుమతించవచ్చు. అయితే, దానికి కారణాలు లేకపోలేదు. కారణాలు ఏమిటంటే, మనం దేవునికి దగ్గరవ్వడానికో, దేవునిలో ఎదగడానికో, లేక పరిశద్ధతలో ఎదగడానికో అనుమతించవచ్చును.

మనకు కష్టాలు వచ్చినప్పుడు, దేవుడు సహాయం చేయడం లేదు, మరచిపోయాడు, ప్రార్థన వినడం లేదు, మనలను చూడడం లేదని అనుకుంటాం..

పరిశుద్ధ గ్రంథంలో గనుక చూసినట్లైతే, చాలా మంది దేవుని సేవకులు, బిడ్డలు శ్రమల గుండా వెళ్ళారు. వారు ఆ శ్రమల గుండా వెళ్ళినప్పుడు ఆయన చేసిన సహాయం చూస్తే ఆయన నిద్రపోవడం లేదని మనకు అర్థమవుతుంది.

### ఎ) షద్రకు, మేషాకు, అబేద్నెగోల ప్రాణాన్ని కాపాడాడు.

నెబుకద్నెజరు రాజు తాను చేయించిన ప్రతిమకు అందరు సాగిలపడి నమస్కరించాలనే ఆజ్ఞను జారిచేసాడు. ఒకవేళ ఎవరైన మ్రొక్కకపోతే వారు మండుచున్న అగ్ని గుండంలో వేయబడునని కూడా చెప్పాడు (దాని 3:11). అయితే, షద్రకు, మేషాకు, అద్నెగోలను ప్రతిమకు మ్రొక్కమని బలవంతం చేసినప్పుడు వారు చెప్పిన మాటలు మనకు ఎంతో ధైర్యాన్ని, విశ్వాసాన్ని ఇస్తాయి. "మేము సేవించుచున్న దేవుడు మండుచున్న ఈ అగ్ని గుండంలో నుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు మరియు



నీ వశము పడకుండా ఆయన మమ్మును రక్షించును. ఒకవేళ ఆయన రక్షింపకపోయినను... ప్రతిమకు నమస్కరింపమని తెలిసికొనుము" అని అన్నారు (దాని 3:16-18). దేవుడు వారి విశ్వాసాన్ని నిలువబెట్టి వారిని అగ్నిగుండంలో నుండి కాపాడాడు. వారు ధైర్యంగా పలికిన మాటలు, దేవుడు వారిని కాపాడిన విధానం చూడగా ఆయన నిద్రపోవడం లేదనే నమ్మకం కలుగుతుంది.

### బి) దానియేలు ప్రాణాన్ని కాపాడాడు.

తన దాసుడైన దానియేలును సింహపుబోనులో వేసినప్పుడు, దేవుడు అతనిని సింహాల బారినుండి కాపాడినాడు (దాని 6:16-22).

ఈ రెండు సందర్భాలు మనం చదివినప్పుడు మనకు అర్థం కావాల్సింది ఏమిటంటే దేవుడు ఎప్పుడు మనలో ఉంటాడు, మనలను చూస్తూ ఉంటాడని గ్రహించాలి. "యెహోవా కన్నులు ప్రతి స్థలము మీద నుండును, చెడ్డవారిని మంచివారిని అవి చూచుచుండును" (సామె 15:3)

అయితే, వారికి అంత విశ్వాసం, ధైర్యం రావడానికి కారణాలు, వారు దేవునితో సమయం గడిపేవారు, ఎక్కువగా ప్రార్థన చేసేవారు, పరిశుద్ధంగా జీవించడానికి ఇష్టపడ్డారు. ఇవన్నీ కూడా దేవుని, ఆయన శక్తిని అర్థం చేసుకోవడానికి, ఆయనలో విశ్వాసాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడ్డాయి. కాబట్టి, మనకు కూడా వీటిని కలిగియుంటే దేవుడు చూస్తున్నాడా అని ప్రశ్నించం.

## 4. దేవుడు కాపాడేవాడైతే ఎందుకు కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు?

కొంతమంది మిషనరీలు, పాస్టర్స్ లేక విశ్వాసులు హింసింపబడుచున్నారు మరియు చంపబడుచున్నారు. అంతేకాకుండా, రకరకాల ఇరుకులు, ఇబ్బందులు గుండా వెళ్తున్నారు. కాని వీరిని చూసినప్పుడు దానియేలు, షద్రకు, మేషాకు, అబేద్నెగోలకు సహాయం చేసిన దేవుడు ఇప్పుడు ఏమాయెనని అనిపించవచ్చు. కాని దేవుని ఉద్దేశాలు లేక చిత్తం ఒక్కొకరి జీవితాల పట్ల ఒక్కొక విధంగా ఉంటాయని అర్థం చేసుకోవాలి.

నిజంగా జరిగిన ఒక సాక్ష్యాన్ని చూద్దాం. "ఒక మిషనరీ కుటుంబం తాము ఉంటున్న దేశంలో సువార్తను ప్రకటిస్తుండగా వారిని జైలులో పెట్టారు. అంతే

కాకుండా, అ మిషనరీని, తన భార్య, కుమారుడి కళ్ళేదుటే చంపారు. కొన్ని రోజుల తరువాత తల్లిని, కుమారుడిని పిలిచి, కుమారునితో జైలు అధికారి, “ఇదిగో నీవు ఈ బైబిల్‌ను తొక్కితే మీ అమ్మను చంపం లేదా చంపేస్తాం” అని అన్నాడు. ఆ కుమారుడు తన తల్లివైపు చూసినప్పుడు, తొక్కవద్దని తల్లి సైగ చేసింది. అతను తొక్కనని చెప్పాడు. అది విన్న జైలు అధికారికి కోపం వచ్చి ఆ తల్లిని కాల్చి చంపాడు. వీరిని చూసిన తరువాత, జైలు అధికారికి ఒక ప్రశ్న వచ్చింది. అది ఏమిటంటే, బైబిల్ అంటే వీరికెందుకింత పిచ్చి? చంపుతామన్న ఎందుకు తొక్క లేదు, వదలడం లేదని అనుకున్నాడు. ఇందులో ఏముందని ఆ జైలు అధికారి తనకెదురుగా ఉన్న బైబిల్‌ను తెరచి చదవడం మొదలు పెట్టినప్పుడు దేవుడు అతనితో మాట్లాడాడు. వెంటనే అతను తన పాపాలను ఒప్పుకొని రక్షణ పొందాడు. దేవుడు చూస్తున్నా కొన్నిసార్లు ఇతరుల రక్షణ కోసం విశ్వాసులైనవారు మరణించడాన్ని అనుమతిస్తాడని గ్రహించాలి.

పౌలు జీవితంలో కూడా ఎన్నో ఇరుకులు, ఇబ్బందులు, శ్రమలు వచ్చాయి. కాని ప్రతి విషయంలో దేవుని వైపు చూస్తూ ఆయన శక్తిని పొందుకుంటూ విశ్వాసంలో ముందుకు సాగిపోయాడు. అందుకని అతని జీవితంలో విజయం చూశాడు. ఇతనే కాదు, పైన పేర్కొన్న వారందరు కూడా దేవుని విజయాన్ని చూసిన వారే. కాబట్టి, విశ్వాసంలో అయన మీద ఆధారపడి ఆయన చిత్త ప్రకారం నడిచినట్లైతే మన జీవితాలలో ఒడుదుడుకులు వచ్చినా కునకని, నిద్రపోని దేవునిలో విజయాన్ని చూస్తాం. అట్టి కృపను దేవుడు మనందరికి దయజేయును గాక! అమేన్!

**సుదర్శన్ రిక్క,** వనస్థలిపురం జోన్, హైదరాబాద్

✦✦✦✦✦✦✦✦

# Safe In The Storm

I have seen the lightening flash,
I have heard the thunder roll
In the arms of Jesus,
safe and secure is my soul
Though my boat is often tossed
in the tempest of the sea
And the waves are roaring
and seem to be overcoming me,
the winds and the waves
still obey the master's command
And nothing, no nothing
can ever shake me out of his hand



Taken from http://www.cavaliersonly.com/poems_by_cindy_wyatt/safe_in_the_storm




# ప్రభువుతో ఒక రోజు

– డేజీ ఎబినేజర్

జూలై 25, 2022న, సికింద్రాబాద్‌లోని ఇహౌ వర్షిప్ సెంటర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రార్థనా సమావేశం నందు బ్రదర్ బి.యం.జోసఫ్ మొదటి, చివర వర్తమానాలలో తెలియజేసిన విషయాలలో నేను నేర్చుకొన్న వాటిని మీతో పంచుకోవాలనే చిన్న ఆశతో ఈ ఆర్టికల్‌ను వ్రాస్తున్నాను. విద్యార్థి పరిచర్య కోసం ప్రార్థించమని దేవుడు మనకు నేర్పించిన విషయాలను నెమరు వేసుకొందాం. దేవుడు మనకు మన బలహీనతలను, బలాలను, అవకాశాలను, ఆందోళన కలిగించే విషయాలను చూపించినప్పుడు సరిచేసుకొని ప్రార్థనాత్మతో పరిచర్యను ముందకు తీసుకు పోవాల్సిన సమయం ఇది.

### మూల వాక్యం

"మీ దేవుడైన యెహోవా కరుణావాత్సల్యములుగల



వాడును, శాంతమూర్తియు అత్యంత కృపగలవాడునై యుండి, తాను చేయ నుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాపపడును గనుక మీ వస్త్రములనుకాక మీ హృదయములను చింపుకొని ఆయనతట్టు తిరుగుడి" (యోవేలు 2:13).

### 1. భయాందోళన కలిగించే విషయాలు

దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు దేశంలో నుండి రప్పించి ప్రాకారములుగల పట్టణములను, ఫలవంతమైన భూమి, సకలమైన పదార్థములతో నిండియున్న యిండ్లను, త్రవ్విన బావులను ద్రాక్షతోటలను, ఒలీవతోటలను, బహు విస్తారముగా ఫలించు చెట్లను కలిగిన కానాను దేశంలో ప్రవేశ పెట్టిన తరువాత వారు తిని తృప్తిపొంది ఆయన ఉపకారమును బట్టి బహుగా సంతోషించిరి. కాని వారు అవిధేయులై ఆయన మీద తిరుగుబాటుచేసి, ఆయన ధర్మశాస్త్రమును లక్ష్యపెట్టక త్రోసివేసి, ఆయన తట్టు తిరుగవలెనని తమకు ప్రకటన చేసిన ప్రవక్తలను చంపి నీకు బహుగా విసుకు పుట్టించిరి (నెహెమ్యా 9:25,26).

దేవుడు ఎంత వాత్సల్యం చూపినా, ఆయనను మరచి తిరుబాటు చేస్తూనే వచ్చారు. దేవుడు యోవేలు ప్రవక్త ద్వారా వారిని హెచ్చరిస్తూ తన ప్రజలకు ఈవిధంగా సెలవిస్తున్నాడు, "గొంగళి పురుగులు విడచిన దానిని మిడుతలు తినివేసి యున్నవి. మిడుతలు విడిచిన దానిని పసరుపురుగులు తినవేసి యున్నవి... క్రొత్త ద్రాక్షారసము మీ నోటికి రాకుండా నాశనమాయెను.

"యెహోవా తన సైన్యమును నడిపించుచు ఉరుము వలె గర్జించుచున్నాడు... యెహోవా దినము బహు భయంకరము, దానికి తాళగలవాడెవడు?" (యోవేలు 1:4,5, 2:11,12)

మనం పరిచర్యలో ముందుకు వెళ్ళేటప్పుడు

మనలను మనం పరీక్షించుకోవాలి. దేవుడు మనలను ఆశీర్వదించే కొలది, తొలి దినాలలో దేవుని పట్ల మనకున్న తృష్ట ఇప్పుడు కలిగియున్నామా? అని ప్రశించుకోవాలి. బైబిల్ స్టడీస్‌లో పాల్గొనడం, తీసుకోవడం, ప్రార్థించడం, రిట్రీట్స్, కాన్ఫరెన్స్‌లకు హాజరు కావడానికి ఆసక్తి కనబరచేవారం. ఇప్పుడు ఏవిధంగా ఉన్నామని పరిశీలన చేసుకోవాలి. మన సమృద్ధి సమస్యలకు, దేవుని గద్దింపుకు కారణం కావద్దు.

### 2. బలహీనతలు

దేవుడు ఏర్పరచుకున్న ప్రజలు మొదటినుండి తిరుగుబాటు స్వభావం కలవారే. పాత నిబంధన గ్రంథంలో చాలాసార్లు చూశాం. చివరకు మలాకి గ్రంథంలోకి వచ్చేసరికి, దేవుని ప్రశ్నించడం మనం చూస్తాం (మలాకీ 1:2,6,7; 2:17; 3:7,8,13,14). మానవుడు దేవునికి వేసిన కొన్ని ప్రశ్నలు...

ఎ) ఏ విషయమందు నీవు మాయెడల ప్రేమజూపితివి?

బి) ఏమి చేసి నీ నామమును నిర్లక్ష్య పెట్టితిమి?

సి) ఏమి చేసి నిన్ను అపవిత్రపరచితిమి?

డి) దేని చేత ఆయనను ఆయాస పెట్టుచున్నాం?

ఇ) దేని విషయంలో మేము నీ యొద్ద దొంగిలితిమి?

"ఇట్టి పనులు నీవు చేసినను నేను మౌనినైయుంటిని అందుకు నేను కేవలము నీవంటివాడనని నీవనుకొంటివి అయితే నీ కన్నులయెదుట ఈ సంగతులను నేను వరుసగా ఉంచి నిన్ను గద్దించెదను'' (కీర్తన 50:20-21).

"మనమెన్నో తప్పిదములు చేసినను ఆయన నేను మౌనినైయుంటినని నీవనుకొనుచున్నావు కాని నిన్ను గద్దించెదను అంటున్నాడు. కాబట్టి, మన బలహీనతలను ఆయన ముందు పెట్టి పశ్చాత్తాపపడితే తప్పక ఆయన మనలను క్షమిస్తాడు.

### 3. అవకాశాలు


ఒక ప్రార్థనాపరుడికి దేవుడిచ్చే అవకాశాలు అద్భుతంగా ఉంటాయి. ఒకవైపు తన ప్రజలను గద్దిస్తూనే వారిని తిరిగి తన యొద్దకు రమ్మని సమాజంలోని అన్ని తరగతుల వారిని దేవుడు కోరుచున్నటూ యోవేలు గ్రంథంలో చూస్తాం. "మత్తులారా మేలుకొని కన్నీరు విడువుడి (1:5), ద్రాక్షా తోట కాపరులారా రోదనము చేయుడి (1:11), యాజకులారా, గోనెపట్ట కట్టుకొని అంగలార్చుడి, దేవుని పరిచారకులారా, గోనెపట్ట వేసుకొని రాత్రంతయు గడుపుడి (1:13), సీయోను కొండ మీద బాకా ఊదుడి (2:1). ఇప్పుడైననూ ఉపవాసముండి కన్నీరు విడుచుచు, దు:ఖించుచు మన:పూర్వకముగా నా యొద్దకు రండి (2:12). మీ వస్త్రములను కాక మీ హృదయములను చింపుకొని ఆయన తట్టు తిరుగుడి (2:13).



కాబట్టి, మనలను మనం తగ్గించుకుని మన:పూర్వకముగా ఆయన తట్టు తిరిగితే దేవుడిచ్చే అవకాశాలను వినియోగించుకొని అన్ని ప్రదేశాలలోని మరియు ఔట్‌రీచ్ సెంటర్స్‌లోని కళాశాలలను గెలవడానికి దేవుడు సహాయం చేస్తాడు.

### 4. బలాలు

"తరువాత నేను సర్వజనుల మీద నా ఆత్మను కుమ్మరింతును" అని దేవుడు సెలవిస్తున్నాడు (యోవేలు 2:28). తండ్రియైన దేవుడు చివరకు యేసు క్రీస్తును మనకొరకు చీల్చినాడు. ఆయన నామమున బాప్తిస్మం పొందినప్పుడు పరిశుద్ధాత్మ అను వరమును పొందుతాం. అందులోనే మన శక్తి ఉందని గ్రహిస్తే మన ప్రాధాన్యతలు మారుతాయి. అంతే కాక, దేవుని శక్తితో పనిచేస్తాం. మనం తీసుకొనే బైబిల్ స్టడీస్ మన పెదవుల నుండి కాక మన హృదయంలో నుండి వస్తుంది మరియు సహవాసం మన ఆకలిగా మారుతుంది. మన హృదయములను చింపుకొంటే, సహవాసంలో తగ్గింపు, క్షమించడం ఉంటాయి. అప్పుడు దేవుని సమాధానం మన హృదయాలను ఏలుతుంది. మనలను మనం దేవునికి సమర్పించుకోవడం మన ఆనందంగా మారుతుంది. " విశ్వసించిన వారు ఆస్తిని అమ్మి వాటి వెల తెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టుచు వచ్చిరి గనుక వారిలో ఎవనికి కొదువ లేక పోయెను. విశ్వసించినవారికి ఆస్తులు లేవు, అప్పులు లేవు, అక్కరలు లేవు (అపొ. కార్య 4:34-35). కాని మనమెప్పుడైతే ప్రభు పనిలో సాగిపోతుంటామో శ్రమలు, శోధనలు తప్పవు. కాని అవే మనకు సిరులుగా మారతాయి. మన రక్షణ, ఇతరులు మన ద్వారా




రక్షింపబడుట మన ఊపిరిగా మారుతుంది. "ఆ కాలమందు యెరూషలేము సంఘమునకు గొప్ప హింస కలిగినందున... చెదిరపోయిరి" (అపొ.కార్య 8:1). సుఖ వలయమును విడిచిపెట్టి ఆయన మనలను పొమన్న చోటికి వెళ్ళినప్పుడు ఔట్‌రీచ్ సెంటర్స్ అన్ని నిండుతాయి. అప్పుడు దేవునికి మహిమ కలుగుతుంది. ఇతరులకు మేలు కలుగుతుంది. మనకు ఆశీర్వాదం లభిస్తుంది. మనం ఆగి, అంగలార్చుట ఎంతో అవసరం.

### మెలకువగా ఉండి ప్రార్థించు

మన పరిచర్యలో కమిటీలపైన కూడా సాతాను ఎక్కువ దాడి చేస్తుంటాడు. మనం పరిచర్యలో వేసే ప్రతి అడుగులో ప్రార్థన ఎంతో ముఖ్యం. యేసు క్రీస్తు తన పరిచర్యలో మరణం వరకు దాసునిగా కొనసాగాడు. సాతానుపై అధికారం కలిగి ఉండడానికి కారణం ప్రతి విషయంలో తండ్రిపై ఆధారపడ్డాడు. అందుకు ఆయన ప్రతిదినం ప్రార్థించేవాడు. తనకు అప్పగింపబడిన పనిని తుదమట్టుకు నమ్మకంగా చేసాడు.

"మెలకువగా ఉండుడని" ప్రభువు మనకు హెచ్చరిస్తున్నాడు (మార్కు 13:32-37). మనం అపవాది మీద అధికారం కలిగియుండాలి. దేవునికి దాసులమై పని జరిగించాలి. సాతానుకు దాసులం కాకూడదు. మన యజమాని పరమ ప్రభువు. దాసునికి ఉండాల్సిన లక్షణాలు ఏమిటంటే తనకంటూ హక్కులు ఉండవు. ఫిర్యాదు చేయలేడు. ఎప్పటికీ తగ్గించుకొని ఉండాలి. క్షమాపణ అడుగుటకు సిద్ధంగా ఉండాలి. కీడు చేసిన వానికి మేలు చేయాలి. అయితే మనలో గర్వం, అధికార దాహం ఉంటే పాపంలో పడిపోతాం. మెలుకువగా లేకపోతే సాతాను ముందు తలవంచవలసి వస్తుంది. మన పరిచర్యలో విభేదాలు రాకూడదు. మన నోరు జాగ్రత్తగా కాపాడుకోవాలి. కీడుకు ప్రతికీడు చేయక మేలు చేయాలి.

### శుద్ధమనస్సుతో ప్రార్థించు

నీతిమంతులమని చెప్పుకునే మనం ఆచరణాత్మకంగా జీవించాలి. ఆయన సన్నిధిలో నిందారహితులంగా జీవించినప్పుడు ఆయన మన ప్రార్థనకు జవాబిస్తాడు. "నా సన్నిధిని కనబడవలెనని మీరు వచ్చుచున్నారే నా ఆవరణమును తొక్కుటకు మిమ్మును రమ్మన్నవాడెవడు? యెహోవా ఈ మాట చెప్పుచున్నాడు. రండి, మన వివాదము తీర్చుకొందము. మీ పాపములు రక్తమువలె... కెంపువలె... అవి హిమము వలె గొఱ్ఱెబొచ్చువలె తెల్లనివగును (యెషయా 1:12,17,19). "నా యందు మీరును మీ యందు నా మాటలును... అడుగుడి మీకు అనుగ్రహింపబడును" (యోహాను 15:7).

### ప్రభు మనసెరిగి ప్రార్థించు

"ఏలీయా మనవంటి స్వభావం గల మనుష్యుడే. వర్షింపక... మరల ప్రార్థన చేయగా... ఆకాశము వర్షమిచ్చెను. భూమి తన ఫలము ఇచ్చెను" (యాకోబు 5:7). వర్షించుట, వర్షింపకుండుట ఏలీయా ఇష్టం కాదు. అది దేవుని ఇష్టం. మనం కూడా ప్రార్థన ద్వారా ఆయన మనసు ఎరిగి ఆయన చిత్త ప్రకారం ప్రార్థించాలి. ఆయన మనసులో ఉన్నది మనదై యుండాలి. అదే సరియైన ప్రార్థన. అర్థవంతమైన మౌనధ్యాన సమయం తగ్గింపు మరియు క్షమించే గుణానికి నడిపిస్తుంది. పరిచర్యలో ఖాళీలు ఏర్పడవు. ప్రభువుతో మనం కలసి పనిచేసేది ప్రార్థన, మనతో కలసి ప్రభువు చేసేది పని.

కాలం నెరిగి... ప్రభు మనస్సు నెరిగి ప్రార్థించు. విద్యార్థి పరిచర్యలో విజయం నీది, నాదే!

**దేజీ ఎబినేజర్,** గ్రాడ్యుయేట్, నల్గొండ.



# జార్జ్ ముల్లర్

## (1805 -1898)

"

విశ్వాసం సాధ్యమయ్యే విషయాలలో పనిచేయదు. మానవులకు సాధ్యమయ్యే విషయాలను బట్టి దేవునికి మహిమ రాదు. మానవుని శక్తి ఎక్కడ ముగుస్తుందో అక్కడ విశ్వాసం ప్రారంభమవుతుంది



ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో యాష్లే డౌన్స్‌లోని పదమూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అనాథ శరణాలయాలు దేవునిపై అసాధారణ విశ్వాసం ద్వారా మనుష్యుడు సాధించగల గొప్ప స్మారక చిహ్నాలలో ఒకటి. ఈ అనాథాశ్రమాలను నిర్మించడానికి దేవుడు జార్జ్ ముల్లర్ హృదయంలో ఉంచినప్పుడు, అతని జేబులో కేవలం రెండు షిల్లింగ్‌లు (50 సెంట్లు) మాత్రమే ఉన్నాయి. ఏ మనిషికి తెలియకుండా, దేవునికి మాత్రమే తన కోరికలు విన్నవించిన అతనికి ఈ అనాథ గృహాల నిర్మాణం మరియు నిర్వహణ కోసం ఒక మిలియన్, నాలుగు లక్షల పౌండ్లు ($ 7,000,000) పంపబడ్డాయి. ముల్లర్ మరణించే సమయానికి, రెండు వేల మంది అనాథలకు వసతి కల్పించగలిగే ఐదు గొప్ప భవనాలు ఉన్నాయి.

## పాపంతో నిండిన ముల్లర్ బాల్య జీవితం

చరిత్రకు తెలిసిన జార్జ్ ముల్లర్ గొప్ప ప్రార్థనా పరులైన వ్యక్తులలో ఒకడు. కానీ అతను క్రీస్తును ఎరుగక ముందు పాపంలో చాలా లోతుగా జీవించాడు. అతను 1805లో ప్రష్యా లో జన్మించాడు. అతని తండ్రి రెవిన్యూ కలెక్టర్‌గా పనిచేస్తూ మరియు లోకానుసారంగా జీవించే వ్యక్తి. అతను తన కుమారులకు పుష్కలంగా డబ్బు ఇచ్చేవాడు మరియు వారు దానిని చాలా వృధాగా ఖర్చు చేసేవారు. తండ్రి లేని సమయంలో ప్రభుత్వ సొమ్మును కూడా తీసికుంటూ జార్జ్ తన తండ్రిని కూడా మోసం చేసేవాడు.

పది సంవత్సరాల వయస్సులో, జార్జ్ హాల్బర్‌స్టాట్‌లోని (Halberstadt) కేథడ్రల్ క్లాసికల్ స్కూల్‌కు పంపబడ్డాడు. అతని తండ్రి అతనిని లూథరన్ మతాధికారిగా చేయాలనుకున్నాడు. అతను దేవుణ్ణి సేవించాలని కాదు కానీ చర్చి నుండి సులభంగా మరియు సౌకర్యవంతంగా జీవించాలని కోరుకున్నాడు. తన బాల్యం గురించి అతను ఇలా చెప్పాడు. "చదువుకోవడం, నవలలు చదవడం, మరియు చాలా చిన్న వయస్సులో ఉన్నప్పటికీ, పాపపు అలవాట్లలో మునిగిపోయాను. ఇది మా అమ్మ అకస్మాత్తుగా మరణించే వరకు, నాకు పద్నాలుగేళ్ల వయస్సు వరకు కొనసాగింది. అనారోగ్యంతో ఆమె చనిపోయే రాత్రి, నేను తెల్లవారుజామున రెండు గంటల వరకు కార్డులు ఆడుతున్నాను. మరుసటి రోజు, ప్రభువు దినం సెలవు కావడంతో నేను నా సహచరులతో కలిసి బీరును మత్తుగా సేవించి వీధుల్లో తిరిగాము."

"నిర్ధారణకు ముందు రోజు, అనైతికంగా ప్రభువు భోజనంలో పాలుపంచుకున్నాను; నేను నా పాపాలను ఒప్పుకోవడానికి మతాధికారిని మోసం చేసాను; అతని కోసం మా నాన్న నాకు ఇచ్చిన ఫీజులో పన్నెండవ భాగాన్ని మాత్రమే నేను అతనికి ఇచ్చాను."

మెరుగైన జీవితాన్ని గడపాలనే కొన్ని మంచి తలంపులు అతనికి వచ్చాయి, కానీ అతను మరింత లోతుగా పాపంలో మునిగిపోతూనే ఉన్నాడు. అబద్ధం, దొంగతనం, జూదం, నవలలు చదవడం, డబ్బు దుబారా చేయడం ఇలా దాదాపు అన్ని రకాల పాపాలలో మునిగిపోయాడు. అతను తన తండ్రి వసూలు చేయడానికి అప్పగించిన కొన్నిఖాతాలను తప్పుగా చేసి, మిగిలిన మొత్తాన్ని జేబులో వేసుకునేవాడు. ఆ డబ్బు పాపపు ఆనందాల కోసం ఖర్చు చేసేవాడు. ఆవిధంగా అతడు తన ఆస్తినంతా కోల్పోయి పేదరికంలోకి వెళ్ళి పోయాడు.

1821లో అతను మాగ్డేబర్గ్‌కు (Magdeburg) విహారయాత్రకు బయలుదేరాడు, అక్కడ అతను ఆరు రోజులు "చాలా పాపంలో" గడిపాడు. తన డబ్బు అయిపోయే వరకు ఖరీదైన హోటల్‌లో ఉన్నాడు. ఆ తర్వాత అతను హోటల్ కీపర్‌ని మోసం చేయాలనే ఉద్దేశంతో పొరుగు గ్రామంలోని మంచి హోటల్‌లో ఉన్నాడు. అక్కడ ఒక భూస్వామిని మోసం చేయడానికి ప్రయత్నించినందుకు అతన్ని అరెస్టు చేశారు. అతను పదహారేళ్ల వయసులో ఈ నేరానికి జైలు పాలయ్యాడు.

## బైబిల్ విద్యార్థిగా ముల్లర్

అతని ఖైదు తర్వాత యువ ముల్లర్ తన ఇంటికి తిరిగి వచ్చాడు. కోపంగా ఉన్న అతని తండ్రి ముల్లర్ ను తీవ్రంగా కొట్టాడు. అతను ఎప్పటిలాగే హృదయంలో పాపాత్ముడిగానే ఉన్నాడు, కానీ తన తండ్రి విశ్వాసాన్ని మరియు తన చుట్టూ ఉన్న అందరి విశ్వాసాన్ని తిరిగి పొందడానికి బాహ్యంగా చాలా ఆదర్శవంతమైన జీవితాన్ని గడపడం ప్రారంభించాడు. అతని తండ్రి అతన్ని హాలే (Halle) లోని క్లాసికల్ స్కూల్‌కు పంపాలని నిర్ణయించుకున్నాడు, అక్కడ క్రమశిక్షణ చాలా కఠినంగా ఉంటుంది. కనుక దానికి బదులుగా నార్డ్‌హౌసెన్‌కు (Nordhausen) వెళ్లాడు ఇక్కడ అతను శ్రద్ధగా

చదువుకున్నాడు, ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు, మరియు లాటిన్, ఫ్రెంచ్, చరిత్ర మరియు అతని స్వంత భాష (జర్మన్)లో ప్రావీణ్యం సంపాదించాడు. అతను అప్పటి తన జీవితాన్ని గురించి ఇలా చెప్పేవాడు "నేను బాహ్యంగా నా తోటి విద్యార్థుల గౌరవాన్ని పొందుతున్నాను కానీ నేను దేవుని గురించి కనీసం పట్టించుకోలేదు, పాపంలో రహస్యంగా జీవించాను, దాని ఫలితంగా నేను అనారోగ్యానికి గురయ్యాను మరియు పదమూడు వారాలు నా గదికి పరిమితమయ్యాను. ఈ సమయమంతా నాకు నిజమైన హృదయ వేదన లేదు. నేను అలసిపోకుండా క్లోప్‌స్టాక్ రచనలను చదివాను. నేను దేవుని వాక్యాన్ని పట్టించుకోలేదు."

అతను మంచి రికార్డులతో హాలే విశ్వవిద్యాలయంలో వేదాంత విద్యార్థిగా ప్రవేశించాడు. ఇది లూథరన్ స్టేట్ చర్చిలో బోధించడానికి అతనికి అర్హతనిచ్చింది. యూనివర్శిటీలో ఉన్నప్పుడు అతను తన డబ్బు మొత్తాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ గడిపాడు."

## నిజ క్రైస్తవ విశ్వాసిగా ముల్లర్

హాలే (Halle) విశ్వవిద్యాలయంలో సుమారు తొమ్మిది వందల మంది దైవత్వ విద్యార్థులు ఉన్నారు. వీరంతా బోధించడానికి అనుమతించబడ్డారు, అయితే వారిలో తొమ్మిది మంది కూడా ప్రభువుకు భయపడలేదని ముల్లర్ అంచనా వేసాడు. 1825, నవంబర్ మధ్యలో ఒక శనివారం మధ్యాహ్నం తన స్నేహితుడితో కలిసి ఒక క్రైస్తవుని ఇంటిలో జరిగిన ప్రార్థనా సమావేశానికి వెళ్ళాడు. అక్కడ కొందరు విద్యార్థులు బైబిల్ చదివారు, పాడారు, ప్రార్థించారు, ముద్రించిన ఉపన్యాసం చదివారు. దాని తర్వాత తన జీవితమంతా అతడు వెతుకుతున్నది ఏదో కనుగొన్నట్లు అతనికి అనిపించింది.

ఆ సమావేశం అనంతరం ముల్లర్ జీవితం చాలా భిన్నంగా మారింది. తన పాపాలు ఒక్కసారిగా క్షమించబడిన నిశ్చయతకు వచ్చాడు. లేఖనాలను చదవడం, క్రమంగా ప్రార్థించడం అలవాటు చేసుకున్నాడు. తన తోటి విద్యార్థులు హేళన చేసినప్పటికీ క్రమంగా చర్చికి వెళుతూ ముల్లర్ క్రైస్తవ జీవితంలో వేగంగా అభివృద్ధి చెందాడు మరియు అతను మిషనరీ కావాలని చాలా కోరుకున్నాడు. కానీ అతను ఒక రోమన్ క్యాథలిక్ అమ్మాయితో ప్రేమలో పడ్డాడు మరియు కొంతకాలం ప్రభువును మర్చిపోయాడు. అప్పుడు ముల్లర్ ఒక యువ మిషనరీ క్రీస్తు కోసం ఒక అందమైన ఇంటిలోని అన్ని విలాసాలను వదులుకోవడం చూశాడు. ఇది అతని స్వంత స్వార్థానికి కళ్ళు తెరిచింది మరియు అతని హృదయంలో క్రీస్తు స్థానాన్ని ఆక్రమించిన అమ్మాయిని వదులుకోగలిగాడు.

## పరిచర్య నిమిత్తమై భారం

మిషనరీగా మారాలనే నిర్ణయానికి అతని తండ్రి తీవ్రంగా బాధపడ్డాడు. ఇకపై డబ్బు పంపకూడదని భావించాడు. కాని ప్రభువు దయతో అతడు విద్యను పూర్తి చేశాడు. అతను యూనివర్శిటీలో కొంతమంది అమెరికన్ కాలేజీ ప్రొఫెసర్లకు జర్మన్ బోధించాడు. అతని సేవలకు వారు అతనికి చాలా రెమ్యునరేషన్ ఇచ్చారు. ముల్లర్ ఇప్పుడు క్రీస్తుకు అనేక ఆత్మలను గెలుచుకునే సాధనంగా ఉన్నాడు. అతను వేలాది మతపరమైన కరపత్రాలను తయారు చేశాడు. ఆత్మల రక్షణకు సంబంధించి చాలా మంది వ్యక్తులతో మాట్లాడాడు.

ముల్లర్ నిష్క్రమించే ముందు విశ్వవిద్యాలయంలో నిజమైన విశ్వాసుల సంఖ్య ఆరు నుండి ఇరవైకి పెరిగింది. ప్రార్థన చేయడానికి, పాడటానికి మరియు బైబిల్ చదవడానికి వారు తరచుగా ముల్లర్ గదిలో కలుసుకునేవారు. నిజంగా భక్తిపరులైన బోధకుల ప్రసంగాలను వినడానికి అతను కొన్నిసార్లు పది లేదా పదిహేను మైళ్లు నడిచాడు. 1827లో ముల్లర్ బుకారెస్ట్‌లోని జర్మన్‌ల వద్దకు మిషనరీ పాస్టర్‌గా వెళ్లడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చాడు, అయితే టర్క్స్ మరియు రష్యన్‌ల మధ్య యుద్ధం దీనిని నిరోధించింది. 1828లో, వారి ఏజెంట్ సూచన మేరకు, అతను తనను తాను యూదులకు మిషనరీగా లండన్ మిషనరీ సొసైటీకి సమర్పించుకున్నాడు. అతను హీబ్రూ భాషలో బాగా ప్రావీణ్యం కలిగి ఉన్నాడు మరియు దాని పట్ల గొప్ప ప్రేమను కలిగి ఉన్నాడు. సొసైటీ వారు అతన్ని వ్యక్తిగతంగా చూసేందుకు లండన్ రావాలని కోరారు. దేవుని సహాయం ద్వారా అతను చివరకు ప్రష్యన్ సైన్యంలో సేవ చేయకుండా జీవితానికి మినహాయింపు పొందాడు మరియు అతను ఇరవై నాలుగు సంవత్సరాల వయస్సులో 1829లో ఇంగ్లాండ్‌కు వెళ్లాడు. అతను

ఇంగ్లండ్‌లో అడుగుపెట్టిన తర్వాత కొంతకాలం ఆంగ్ల భాషను స్పష్టంగా మాట్లాడలేకపోయాడు.

ఇంగ్లండ్‌కు వచ్చిన వెంటనే ముల్లర్ తన జీవితాన్ని పూర్తిగా విప్లవాత్మకంగా మార్చిన లోతైన క్రైస్తవ అనుభవాన్ని పొందాడు. తన ఆరోగ్యం కోసం స్వదేశానికి వెళ్లమని సలహా ఇవ్వడంతో, అతను దాని గురించి ప్రార్థించాడు మరియు చివరకు వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. లండన్‌కు తిరిగి వచ్చినప్పుడు, ముల్లర్ శిక్షణా సెమినరీలోని తన సోదరులను తాను గ్రహించిన లోతైన సత్యాలలోకి నడిపించడానికి ప్రయత్నించాడు.

ముల్లర్ ఆరోగ్యం లండన్‌లో క్షీణించింది మరియు అతని ఆత్మ కూడా ఇప్పుడు దేవుని కోసం అగ్నిలా మండుతూ ఉంది. అతను తన రోజువారీ చదువులో స్థిరపడలేకపోయాడు. క్రీస్తు రాకడపై అతని కొత్తగా సంపాదించిన విశ్వాసం కూడా ఆత్మల సంపాదనకు కృషి చేయడానికి బలపరచ సాగింది. తాను చేయాలనుకుంటున్న క్రైస్తవ పనిని వెంటనే ప్రారంభించేందుకు ప్రభువు తనను నడిపిస్తున్నాడని అతను భావించాడు మరియు లండన్ మిషనరీ సొసైటీ అతనిని నిర్దేశించిన శిక్షణ లేకుండా బయటకు పంపదు కాబట్టి, అతను వెంటనే స్వంతగా పరిచర్యకు వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు.

## వివాహం మరియు సంఘ పరిచర్య

దీని తరువాత అతను డెవాన్‌షైర్‌లోని టీగ్‌మౌత్‌లోని ఎబెనెజర్ చాపెల్‌కు పాస్టర్ అయ్యాడు. డెవాన్‌షైర్ మహిళ మిస్ మేరీ గ్రోవ్స్‌తో అతని వివాహం జరిగింది. ఆమె ఎల్లప్పుడూ తన భర్తతో సమానంగా ఉండేది మరియు వారి వైవాహిక జీవితం చాలా సంతోషంతో నిండి ఉండేది. వారు తమ అవసరాలను ప్రభువుకు తప్ప మరెవరికీ చెప్పలేదు. కానీ కొన్నిసార్లు వారు తమ ఆదాయం మునుపటి కంటే ఎక్కువగా పొందేవారు. తమ ప్రస్తుత అవసరాలకు మించి ఉన్నదంతా ఉచితంగా పరిచర్యకై ఇచ్చేవారు మరియు వారు తమ అనుదిన ఆహారం కోసం ప్రభువును విశ్వసించారు.



ముల్లర్ చుట్టుపక్కల ఉన్న అనేక పట్టణాలలో బోధించాడు మరియు అతని సమావేశాలలో అనేక మంది ఆత్మలు క్రీస్తు వద్దకు తీసుకురాబడ్డాయి. 1832లో తన పని టీగ్‌మౌత్‌లో ముగిసిందని, బ్రిస్టల్‌కు వెళ్లి పనిచేయాలని ప్రభువు తనను నడిపిస్తున్నాడని భావించాడు. ఆ నగరానికి పిలిచిన తన స్నేహితుడు మిస్టర్ క్రెయిక్‌తో సహ-పాస్టర్‌గా పనిచేశాడు. జీతం లేకుండా శ్రమల పడి వారు గిడియాన్ మరియు బేతెస్థ సంఘాలలో (Gideon and Bethesda) చేసిన పరిచర్య గొప్పగా ఆశీర్వదించబడింది. తక్కువ సమయంలోనే సభ్యత్వం నాలుగు రెట్లు పెరిగింది. ముల్లర్ అనాథల కోసం తన గొప్ప పనిని ప్రారంభించిన తర్వాత కూడా అతను జీవించి ఉన్నంత కాలం వారికి బోధిస్తూనే ఉన్నాడు. అతను మరణించే సమయానికి బేతెస్థ చాపెల్‌లో సుమారు రెండు వేల మంది వ్యక్తులతో కూడిన సంఘాన్ని కలిగి ఉన్నాడు.

1834లో మిస్టర్ ముల్లర్ స్వదేశం మరియు విదేశాల కోసం స్క్రిప్చర్ నాలెడ్జ్ ఇన్‌స్టిట్యూషన్‌ను ప్రారంభించాడు. క్రైస్తవ డే-స్కూళ్లకు సహాయం చేయడం, మిషనరీలకు సహాయం చేయడం మరియు లేఖనాలను పంపిణీ చేయడం దీని లక్ష్యం. ఈ సంస్థ, ప్రాపంచిక పోషణ లేకుండా, ఎవరినీ సహాయం అడగకుండా, అప్పులు చేయకుండా, కమిటీలు, చందాదారులు లేదా సభ్యత్వాలు లేకుండా ప్రభువుపై విశ్వాసం ద్వారా మాత్రమే (1,500,000 ($ 7,500,000)) కంటే ఎక్కువ మొత్తాన్ని పొంది పంపిణీ చేశారు. ఇందులో ఎక్కువ భాగం అనాథ శరణాలయం కోసం వెచ్చించారు. మిస్టర్ ముల్లర్ మరణించే సమయానికి 122,000 మంది వ్యక్తులు ఈ నిధుల ద్వారా మద్దతిచ్చే పాఠశాలల్లో బోధించబడ్డారు మరియు దాదాపు 2,82,000 బైబిళ్లు మరియు 15,00,000 నిబంధనలు పంపిణీ చేయబడ్డాయి. అలాగే 11,20,00,000 మతపరమైన పుస్తకాలు, కరపత్రాలు మరియు కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో మిషనరీలకు సహాయం అందించారు; మరియు ఇదే నిధి ద్వారా పదివేల మందికి తక్కువ కాకుండా అనాథలను సంరక్షించారు.

డెబ్బై సంవత్సరాల వయస్సులో, మిస్టర్ ముల్లర్ గొప్ప సువార్త పర్యటనలు చేయడం ప్రారంభించాడు. అతను

2,00,000 మైళ్లు ప్రయాణించాడు, ప్రపంచమంతటా తిరుగుతూ అనేక దేశాల్లో మరియు అనేక భాషల్లో బోధించాడు. అతను 4,500 లేదా 5,000 మంది వ్యక్తులతో మాట్లాడాడు. అతను అమెరికా సంయుక్త దేశాలు అంతటా మూడు సార్లు పర్యటించి బోధించాడు. తనకు తొంభై సంవత్సరాల వయస్సు వరకు తన మిషనరీ లేదా సువార్త పర్యటనలను కొనసాగించాడు. ఈ పదిహేడు సంవత్సరాల సువార్త పనిలో అతను మూడు మిలియన్ల ప్రజలను ఉద్దేశించి ప్రసంగించాడని అతను అంచనా వేసాడు. అతని ఖర్చులన్నీ విశ్వాస ప్రార్థనకు సమాధానంగా పంపబడ్డాయి.

### అనాథ శరణాలయాల నిర్మాణం

బ్రిస్టల్‌లోని గొప్ప అనాథ శరణాలయాల నిర్మాణం మరియు నిర్వహణ ముల్లర్ యొక్క అన్ని కార్యక్రమాలలో గొప్పది. అతను తన జేబులో కేవలం రెండు షిల్లింగ్స్ (50 సెంట్లు)తో పనిని ప్రారంభించాడు కానీ ప్రార్థనకు సమాధానంగా మరియు మానవులకు తన అవసరాలను తెలియజేయకుండా, అతను గొప్ప భవనాలను నిర్మించడానికి మరియు అరవై సంవత్సరాల పాటు అనాథలను అనుదినం పోషించడానికి అవసరమైన వనరులను పొందాడు.

జార్జ్ ముల్లర్ అనాథ ఆశ్రమంలో ఒకరోజు వంటవాడు ఈరాత్రి పిల్లలకు పెట్టడానికి ఏమి లేదని చెప్పాడు. సరే అని చెప్పి ప్రార్థించడం ప్రారంభించారు ముల్లర్. రాత్రి 7 గంటలు అయ్యింది. వార్డెన్ వచ్చి అయ్యగారు ఏమి చెయ్యమంటారు? అని అడిగాడు. పిల్లలను ప్లేట్స్ పట్టుకొని డైనింగ్ హాల్ లో కూర్చోమని చెప్పండి. ముల్లర్ మాటలకు వంటవాడు, వార్డెన్ ఆశ్చర్యపోయారు. ఈయనకేమైనా పిచ్చి పట్టిందా అనుకొని, ఆయన చెప్పినట్లే చేసారు. ఈలోపు ఒక పెద్ద లారీ ఆశ్రమంలోనికి ప్రవేశించింది. వాళ్ళు ఇలా చెప్పారు – ఈ రోజు పట్టణంలో ఒక పెద్ద సభ ఏర్పాటు చెయ్యబడింది. హటాత్తుగా పిలువబడిన ముఖ్య అతిథులలో ఒకరు చనిపోయారు. మీటింగ్ రద్దు చేసారు. సిద్ధ పరచిన ఆహార పదార్థాలు మీ ఆశ్రమానికి అందజేయమన్నారు. ఆహార పదార్థాలు లారీ నుండి దించుతూ వుండగానే, వెలుపల పాలు తీసుకెళ్తున్న లారీ పంచర్ అయ్యింది. ఆ లారీ డ్రైవర్ ఆ విషయాన్ని వాళ్ళ బాస్‌కి చెప్పాడు. అవతల నుండి వాళ్ళ బాస్ 'నీవెక్కడున్నావ్?' అని అడిగితే ముల్లర్ గారి ఆశ్రమం దగ్గర అని సమాధానమిచ్చాడు. వాళ్ళ బాస్ "అయితే, ఆ మిల్క్ ప్యాకెట్స్ ఆశ్రమంలో ఇచ్చేసి, లారీ ప్రక్కన పెట్టు."అని చెప్పాడు. ఆ ప్యాకెట్స్ 15 రోజుల వరకు పిల్లలకు సరిపోయాయి.



"ముల్లర్ కేవలం దేవునిపై విశ్వాసంతో మాత్రమే స్థాపించిన అనాథాశ్రమాలలో 10,000 మందికి పైగా బాల బాలికలు ఆశ్రయం పొందారు."

### ముగింపు

ముల్లర్ కేవలం దేవునిపై విశ్వాసంతో మాత్రమే స్థాపించిన అనాథాశ్రమాలలో 10,000 మందికి పైగా బాల బాలికలు ఆశ్రయం పొందారు. విశ్వాస వీరుడు జార్జ్ ముల్లర్ 1898లో మార్చి 10న ప్రభువు సన్నిధికి చేరుకున్నారు. ముల్లర్ విశ్వాసం మనందరినీ సమాజసేవకు పురికొల్పాలని ఆశిస్తున్నాను.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, ప్రగతినగర్, హైదరాబాద్



# Prayer our lifeline

I am Herbert Jose, a graduate of the HCU zone. We are from Chennai. I work for an IT company. Work brought us to Hyderabad and we have been staying here for about ten years. I am originally from a catholic background. Approached God only as a 'blessing giver' and all through childhood used Him as an ATM for good marks. I studied BE at the prestigious Guindy Engineering College, Chennai.

I was introduced to the EU hostel bible study during my first year. I was fascinated when brothers opened the scriptures and studied them verse by verse. I never had the experience of hearing the word of God like this. I engaged in Bible study and continued sincerely. During those days, in one DTC, the preacher asked whether you are assured of your salvation. I wasn't sure. It was then that the Lord helped me through Rom 10:9, to make a commitment and become His child. From there, I began a fascinating journey with Jesus. God enabled me to learn a lot in a short period. Since then, I have served the Lord in various capacities.

God transforms all of us. Before, I was quiet, introverted, shy and fearful. Those who know me now don't believe that I had such a past. Likewise, in many areas, God changed me, transformed me. He used this changed personality of mine in His work for His Glory. God blessed me with a wonderful life partner in Dr.Keren. After four years of marriage, after much prayer, God blessed us with twin girls - Jedida and Shifra. Prayer has been our lifeline from then onwards.

In May 2021, during the severe second Covid wave, I was also

affected. Despite the medication, my fever didn't go down and my oxygen levels dropped. I was hospitalized and the situation worsened. My lungs were 80% affected. They put me on a ventilator. After two weeks, I came out of the ventilator. But the situation is still critical. My organs started to fail one by one. They had to put me back on the ventilator a second time. My lungs were 100% infected. The entire medical community declared it as an end for me. But outside, since this situation began, all our known believers mobilized prayers. Friends from Church, EU/EGF across the globe, their friends, and scores of people who didn't know me prayed for me. This support and God's grace helped my wife and children to remain strong during these times. A true example of the universal church helping. At the peak of it, I had a cardiac arrest. God saved me. From there, God brought me back to life and restored me to almost normal. Spent two months in ICU and two months in rehab. We consider these four months as a very high point in our spiritual life because we learned invaluable practical lessons - God still works out miracles - Prayer should be the lifeline of a believer - When the universal church comes together to help, God is pleased. Please have prayer as your lifeline as well.

**Herbert Jose, graduate, HCU zone**

✦✦✦✦✦✦✦✦





# నడిపించు నా నావ

– చేగూడి శ్యామలా కృపారావ్

ఎంతో ఓపికగా చివరి క్లాసు వరకు అటెండయ్యి బయటపడ్డా. బాగా ఆకలిగా వుంది. చిన్నప్పుడు బడి నుండి రాగానే అమ్మ పెట్టిన వేడి వేడి అన్నం, కూరలు... చేతులు కాలుతున్నా, ఆలాగే ఉదుకంటూ తినడం గుర్తొచ్చింది. ఇంకెప్పుడూ అలా తినే పరిస్థితులు రావేమో! ఎందుకంటే 'అమ్మ' లేదు. అలా ఆర్తిగా వండి పెట్టేవాళ్ళు లేరు. కరోనా మహమ్మారి అమ్మను కబలించింది. ఎంత ఆపుదామనుకున్నా ఆపలేక పోయాను కన్నీళ్ళను.

ప్రక్కనే నాతో నడుస్తున్న క్లాస్‌మేట్ నా కన్నీళ్ళను చూసి, భుజం తట్టి ఆకలి అన్నావుగా! పదా క్యాంటీనుకు అన్నాడు. నా కన్నీళ్లు ఆకలివి కావని తనకూ తెలుసు.

✦✦✦✦✦✦✦✦

అమ్మ చనిపోయినప్పటినుండి తేరుకోలేకపోతున్నాను. ఈ లోకంలో నాకంటూ ఎవరూ లేరు అన్పిస్తూ వుంటుంది. ఎంతో నిరాశ, నిస్పృహ... ఎవరి కోసం చదువుకోవాలి? ఎందుకోసం బతకాలి? ఎపుడూ ఇవే ఆలోచనలు. నా చిన్నతనములో నాకు ఆరోగ్యం బాలేక ఏ దేవుడూ, ఏ డాక్టరు బాగుచేయలేని పరిస్థితుల్లో నన్ను బ్రతికించుకొనే క్రమంలో నిజమైన దేవుడు 'యేసుక్రీస్తని' తెలుసుకున్నది. "నువ్వు నిజమైన దేవుడివైతే నాబిడ్డని బ్రతికించు. నీకోసం అంకితం చేస్తాను ఈ బిడ్డని అని మ్రొక్కుకున్నదట (అమాయకంగా). నేను బ్రతికి బయటపడేసరికి, ఆయనొక్కడే దేవుడని నమ్మి, విశ్వసించి ఆయన కోసమే జీవించడానికి తీర్మానించు కున్నది. ఆలోచిస్తూ తింటూవున్న నన్ను నా క్లాస్‌మేట్ మళ్ళీ మళ్ళీ భుజం తడుతూ తినమని పురమాయిస్తున్నాడు.

యేసుక్రీస్తు ఒక్కడే నిజమైన దేవుడు. ఆయనను మాత్రం నువ్వు ఎప్పుడూ విడువద్దు, మరువద్దు. ఆయనే

నిన్ను బ్రతికించాడు అని రోజా చెప్పేది. కనుకనే చిన్న తనం నుంచి యేసుక్రీస్తు అంటే గౌరవం, ప్రేమ, భక్తి. అంతకు మించి ఇంక ఏమీ తెలీదు. పక్కనున్న క్లాస్‌మేట్ తను తిని, బిల్‌కట్టి వచ్చాడు. కానీ నా ఆలోచనలకు అంతరాయం కలగడం లేదు. తను వాచీ చూసుకుంటూ మళ్ళీ భుజం తట్టాడు తినమని. అవును వీడు! ఇలా ఆప్యాయంగా భుజం తట్టి ఒక క్యాంపుకు నన్ను తీసికెళ్ళడం ద్వారానే ఆయన రక్షకుడని తెలుసుకొన్నాను, స్వంత రక్షకునిగా స్వీకరించాను. ఒకరోజు నేను అమ్మని ఈ రక్షకుని చెంతనే కలుసుకుంటా... మళ్ళీ కన్నీళ్ళను ఆపలేకపోయాను. మళ్ళీ వాడు అంటే... నా క్లాస్‌మేట్, రూమ్‌మేట్... అంతకంటే నాకు మంచి స్నేహితుడు, మళ్ళీ భుజం తట్టాడు వెళ్దామని నేను తినకుండా వదిలేసిన ప్లేట్ వైపు చూస్తూ.

నడుస్తూ ఆలోచిస్తున్నాను మళ్ళీ. నిజంగా ఇలా జీవించడమంటే దేవుని కోసం జీవించడం చాలా కష్టం. అన్నాను వాడితో. ఈసారి వాడు భుజం తట్టి ఊరుకోకుండా భుజం మీద చెయ్యి వేస్తూ నీకు తెలుసా? దేవుడు లేకుండా జీవించడం కూడా చాలా కష్టం. ఆయన్ని మన జీవితాల్లోకి ఆహ్వానించాక పరిశుద్ధాత్మ దేవుని కాపుదలలో, గైడెన్స్‌లో మనముంటాం. మన కష్ట సుఖాలలో, అన్ని వేళల్లో ఆయన మనతో ఉంటాడు.

మన జీవిత నావలో కలిగే ఒడిదుడుకులు, తుఫానులు, హోరుగాలులు, మింగేసేలా ఉవ్వెత్తున్న ఎగిసే కెరటాలు చేసే హోరు కంటే బిగ్గరగా ఆయన స్వరం వినిపిస్తుంది. “ప్రశాంతంగా ఉండండి” అని నీకా స్వరం ఎప్పుడైనా వినిపించిందా? సూటిగా అడిగాడు.

ఆ అవును! చాలా సార్లు విన్నాను. నా మనసులో రేగే అలజడులను భయపెట్టే భయంకరమైన అలలను ‘ఆగండి’ అని గద్దించాడు అన్నాను.

అవున్రా! ఆయన మన జీవిత నావలో ఉంటే చక్కని రేవుకు సురక్షితంగా నడిపిస్తాడు రా అలవోకగా అంటూ మళ్ళీ భుజం తట్టాడు. తుఫాను తర్వాత కలిగిన నెమ్మదిలా నా హృదయం తేలిక పడింది.

**“నడిపించు నానావ.. నడిసంద్రమున దేవా”** అని పాడుకుంటూ ముందుకు సాగాను

---

చేగూడి శ్యామలా కృపారావ్, టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

✦✦✦✦✦✦✦✦

## ఆగష్టు ‘22 పజిల్ - గలతీయులకు (3 - 4 అధ్యాయాలు)

జవాబులు

**అడ్డం**

1. విశ్వాసము
2. ఆత్మను
5. కాలము
6. మూలపాఠములకు
8. నీతిమంతులుగా
12. ఆసక్తిగా
14. అవివేకులారా
16. వారసుడవు
17. హాగరు
18. క్రీస్తు స్వరూపము
19. శాపమునకు
20. దేవుడు

**నిలువు**

1. విశ్వాసమూలముగా
2. అత్మనుసారముగా
3. బాలశిక్షకుడు
4. ఇస్సాకు
7. పాపములో
9. నీతిగా
10. వాగ్దానము
11. ప్రసవ వేదన
13. యేసుక్రీస్తు
14. అబ్రాహామునకు
15. దేవుని కుమారులు

విజేతలు: 1. ఆర్. కరుణ్ కుమార్ 2. మహేశ్వరి, స్టడీ సెంటర్

# చిన్న కుమారుడు

## మరలా తప్పిపోయాడు

**– వెస్లీ మారుమూడి**



**అ**వును, మీరు చదివింది నిజమే. చిన్న కుమారుడు మరలా తప్పిపోయాడు. మరలా తప్పిపోవడమేంటని అనుకుంటున్నారా? తండ్రి నుండి తన వాటా తీసుకొని, జల్సాలకు తగలేసి, కరువు కాలంలో ఖాళీ కడుపుతో ఉండగా బుద్ధొచ్చి ఇంటికి తిరిగొస్తే, తండ్రి క్షమించి, ఇంట్లోకి రానిచ్చాడని మనకు తెలుసుగా! ఇప్పుడు చిన్న కుమారుడి జీవితం సాఫీగా సాగిపోతుంది. తండ్రి ఇంటిలో సమృద్ధిని, సుఖాన్ని అనుభవిస్తూ ఆనందిస్తున్నాడు. తిరిగొచ్చాక ఎలాంటి పొరపాట్లు చేయడం లేదు. చెడు అలవాట్లు, చెడు తిరుగుళ్ళు, చెడు స్నేహాలు లేవు.

కొంతకాలానికి పరిస్థితి మరోలా మారింది. ఇంట్లోనే ఉంటాడు, కలిసి భోజనం చేస్తాడు, కానీ ఎవరితో కలవడు, ఎవరితో మాట్లాడడు. తండ్రితో మాట్లాడడమైతే పూర్తిగా మానేశాడు. తన సరదాల్లో మునిగితేలే తనకు తండ్రితో మాట్లాడే సమయమెక్కడిది? కొడుకు తిరిగొచ్చాడని, చాలా మారాడని తండ్రితోనే ఉన్నాడని ఊరంతా అనుకుంటున్నారు. కానీ ఒకే ఇంట్లో ఉన్నా తండ్రికి చాలా దూరంగా ఉంటున్నాడు.


అన్ని తనకు నచ్చినట్లే ఉండాలి. ఎవరైనా తన మాటకు అడ్డు చెప్తే తట్టుకోలేడు. తండ్రి నుండి అంత క్షమాపణ పొందినవాడు, ఇప్పుడు పనివాళ్ళు చేసే చిన్న చిన్న తప్పుల్ని క్షమించట్లేదు. పైగా అయిందానికి, కాందానికి వారిని తిట్టిపోస్తున్నాడు. తండ్రి ఏ పరిస్థితిలో అంగీకరించాడో మర్చిపోయి ఇష్టారాజ్యంగా జీవిస్తున్నాడు. తండ్రి సలహాలు తీసుకొని, ఆయన చెప్పినట్లు నడవాల్సిన వాడు, ఇప్పుడు ఇంట్లోనే ఉన్నా స్వంత నిర్ణయాలే తీసుకుంటున్నాడు.

ఓ వైపు పొలాలు కోతకొచ్చాయి. పనివాళ్ళతో సహ ఇంటిల్లిపాది పనిచేస్తున్నారు, ఒక్క చిన్న కుమారుడు తప్పా! కుమారునిగా తన బాధ్యతను నెరవేర్చవలసిన వాడు, బాధ్యతారాహిత్యంగా జీవిస్తున్నాడు. తన వ్యక్తిగత విషయాలే తప్ప, కుటుంబ వ్యవహారాల ఊసేలేదు. వారసుడిగా తండ్రి ఇంట్లో సమృద్ధిని అనుభవిస్తున్నాడే గాని, విధినిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నాడు. అడపాదడపా తండ్రి హెచ్చరిస్తూనే ఉన్నా, ఆయన గద్దింపును పెద్దగా పట్టించుకోలేదు.

లోకం దృష్టిలో తండ్రితోనే ఉన్నాడు, కానీ తన కర్తవ్యాన్ని విస్మరించాడు. చేయాల్సిన పని చేయకపోవడం కూడా తప్పే కదా! చిన్న కుమారుడు అంగీకరించబడ్డాడు కాని మరలా తప్పిపోయాడు. గతంలో బయటికెళ్ళి తప్పిపోయాడు, ఈసారి ఇంట్లోనే ఉండి తప్పిపోయాడు. బహుశా తండ్రి ప్రేమను, క్షమాపణను లైట్‌గా తీసుకున్నాడేమో! బహుశా ఇంకా తండ్రి మనసు అతనికి అర్థం కాలేదేమో! పాపమూలాలు ఇంకా చావలేదేమో! తండ్రి దండించే వరకూ తెచ్చుకోకుండా మరొక్కసారి బుద్ధితెచ్చుకుంటే బావుణ్ణు!

**వెస్లీ మారుమూడి,** తిరుమలగిరి, సికింద్రాబాద్

# Book Review




- C. Ch. Nagaraj

**Book Title : Servant**
**Author : P.T. Chandapilla**
**No. of Pages : 83**
**Publisher : O.M Books**
**Cost : 35/-**

The book "Servant" disturbs, especially those in the world of Christian leadership. Yes, it is true, how? Definitely read this book. You may know the truth.

This book was written by P.T. Chandapilla. When I started reading this book I wondered, there is so much to learn in this book. God told me, you have to correct yourself. What I learned through this book is that servanthood means Love the unlovable and serve the unlovable. A Christian servanthood is the commission commanded by God. Christian servanthood is not an option but a condition to be disciples of Jesus. The Christian servanthood that Jesus established for us defines action and practice i.e Christian service and action, teaching and training through practice and precepts. This book has seven chapters. Every chapter is Excellent! And the meaning of the servanthood is greatly explained.

Jesus Christ is the richest man in the world. He became the poorest of the men. In fact, he had become a bond slave possessing nothing but depending on others even for basic needs. Thus, the Christian servanthood is becoming poor to enrich others.

Servant leadership is the global standard. The call to the Christian Servant hood is a call to death. To become bond slave is the first step and requirement for the Christian servanthood. The first right of the Christian servanthood is the right to serve freely as Jesus himself served without any charge. He is "The man for others", served freely and died serving on the cross and He is still serving. The ministry is a gift from God to serve others freely like Jesus Christ.

When I finished reading this book, my heart was very painful, I realized that God called me to serve others and that my heart and mind were ready to serve others. So, my dear beloved brothers and sisters, I strongly recommend this book to read and read and transform into Christ likeness.


## About the Author

PT Chandapilla served as Vicar General of the Evangelical Church of St. Thomas of India, and he served UESI as its first General Secretary, and served twenty years in the UESI. Other books written by him are Master Trainer, My Mother My Teacher, A Grain of Wheat.

**C. Ch. Nagaraju, Staff, Nizamabad**

✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦

## సెప్టెంబర్'22 పజిల్ - గలతీయులకు (5 - 6 అధ్యాయాలు)




**అడ్డం**

1. ఎవరికి సున్నతి పొందుటయందును, పొందకపోవుట యందును ప్రయోజనం లేదు?
5. ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మనుండి ------- పంటకోయును
7. నేను యేసు యొక్క ----- నా శరీరమందు ధరించియున్నాను.
8. ధర్మశాస్త్రయంతయు నిన్ను వలె నీ పొరుగువానిని ----- అను ఒక్క మాటతో సంపూర్ణమై ఉన్నది.
9. ----- దేవుడు వెక్కిరింపబడడు.
11. సున్నతి పొందిన యెడల క్రీస్తు వలన ప్రయోజనమేమియు కలగదని ఎవరు చెప్పుచున్నారు?
12. ఏమి అనుగ్రహించి క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు?
14. ధర్మశాస్త్రము వలన ----- తీర్చబడు వారెవరో వారు క్రీస్తులో నుండి బొత్తిగా వేరు చేయబడియున్నారు (కుడి నుండి)
15. ------- కొంచెమైనను ముద్ద అంతయు పులియజేయును.

**నిలువు**

1. పౌలు ఎవరి ముద్రలు తన శరీరమందు ధరించియున్నాడు?
2. ఒకని భారములనొకడు భరించి వేటిని ---- పూర్తిగా నేరవేర్చాలి?
3. శరీర కార్యములు చేయువారు దీనిని స్వతంత్రించు కొనరు
4. మనం విశ్వాసం గలవారమై ఏమి సఫలమగునని ఆత్మ ద్వారా ఎదురుచూచుచున్నాము (క్రింద నుండి)
6. మనం ----- యందు విసుకక యుందము.
10. ------నకు విధేయులు కాకుండా గలతీయులను ఎవడు అడ్డగించెనని పౌలు ప్రశ్నిస్తున్నాడు?
13. సున్నతి పొందిన ప్రతి మనుష్యుడు దేనిని ఆచరింపబద్ధుడై ఉన్నాడు (క్రింద నుండి)
16. క్రీస్తు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను, దురాశలతోను ------ వేసియున్నారు.

**సునీత రవిబాబు,** గ్రాడ్యుయేట్, మహబూబ్‌నగర్

# జాబ్ అలర్ట్స్

## స్టేట్ బ్యాంక్ ఆఫ్

ఇండియా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ బ్రాంచిల్లో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్(ఎస్‌సీఓ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం పోస్టుల సంఖ్య: 714

పోస్టుల వివరాలు: మేనేజర్, రిలేషన్ మేనేజర్, ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్, సీనియర్ రిలేషన్ మేనేజర్,రీజనల్ హెడ్, అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ తదితరాలు.

విభాగాలు: డాట్‌నెట్ డెవలపర్, జావా డెవలపర్, బిజినెస్ ప్రాసెస్, ఆపరేషన్స్ టీమ్, బిజినెస్ డెవలప్‌మెంట్ తదితరాలు.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో డిగ్రీ /బీటెక్/బీఈ/ఎంటెక్/ఎంఈ/ఎంసీఏ/ ఎంఎస్సీ(కంప్యూటర్‌సైన్స్/ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ /ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్)/ఎంబీఏ/పీజీ/పీజీడీఎం ఉత్తీర్ణులవ్వాలి.

వయసు: పోస్టును అనుసరించి 01.04.2022 వరకు 20 నుంచి 50 ఏళ్లు ఉండాలి.

పని అనుభవం: సంబంధిత స్పెషలైజేషన్‌లో కనీసం రెండేళ్లు నుంచి 12ఏళ్లు పని అనుభవం ఉండాలి.

ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూలో మెరిట్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. మేనేజర్, ఇంజనీర్ ఉద్యోగాలకు మాత్రం దరఖాస్తులను షార్ట్‌లిస్ట్ చేసి అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలుస్తారు. ఇందులో ప్రతిభ ఆధారంగా నియామకాలు చేపడతారు.

పరీక్ష విధానం: ఆన్‌లైన్‌లో పరీక్ష జరుగుతుంది. రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్, ఐటీ నాలెడ్జ్, రోల్ బేస్డ్ నాలెడ్జ్ సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు. మొత్తం 100 మార్కులకు గాను 70 మార్కులు ఆన్‌లైన్ పరీక్ష నుంచి మరో 30 మార్కులు ఇంటర్వ్యూ ఆధారంగా ఉంటుంది.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 20.09.2022

వెబ్‌సైట్: https://sbi.co.in/

## ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ)

సదరన్ రీజియన్ పరిధిలోని వివిధ విమానాశ్రయాలలో.. జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి, లక్షద్వీప్ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం పోస్టుల సంఖ్య: 156

పోస్టుల వివరాలు: జూనియర్ అసిస్టెంట్ (ఫైర్‌సర్వీస్) ఎన్ఈ4–132, జూనియర్ అసిస్టెంట్(ఆఫీస్)ఎన్ఈ4 –10, సీనియర్ అసిస్టెంట్(అకౌంట్స్)ఎన్ఈ6 –13, సీనియర్ అసిస్టెంట్(అధికారిక భాష)ఎన్ఈ6–01.

అర్హత: పదో తరగతి, 10+2, సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులవ్వాలి.

వయసు: 25.08.2022 నాటికి 18 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.

జీతం: జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు రూ.31,000 నుంచి రూ.92,000, సీనియర్ అసిస్టెంట్ పోస్టులకు రూ.36,000 నుంచి రూ.1,10,000 ఉంటుంది.

ఎంపిక విధానం: రాతపరీక్ష (కంప్యూటర్ ఆధారిత పరీక్ష), వైద్య, శారీరక దారుఢ్య పరీక్షలు, ధ్రువపత్రాల పరిశీలన, డ్రైవింగ్ పరీక్ష తదితరాల ఆధారంగా ఎంపికచేస్తారు.

కంప్యూటర్ ఆధారిత పరీక్ష కేంద్రాలు: చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చిన్, విజయవాడ.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభ తేది: 01.09.2022

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరితేది: 30.09.2022

వెబ్‌సైట్: http://www.aai.aero/

## ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ

వివిధ కంటోన్మెంట్‌లు, మిలిటరీ స్టేషన్లలోని ఆర్మీ పబ్లిక్ స్కూళ్లలో టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్(పీజీటీ), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ), పీఆర్‌టీ(ప్రైమరీ టీచర్)

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గ్రాడ్యుయేషన్, పీజీ, డీఈఎల్ఈడీ, బీఈఎల్ఈడీ, బీఈడీ ఉత్తీర్ణతతో పాటు సీటెట్, టెట్ అర్హత తప్పనిసరిగా ఉండాలి.

వయసు: 01.04.2023 నాటికి ఫ్రెషర్స్ 40 ఏళ్ల లోపు, అనుభవజ్ఞులైన అభ్యర్థులు 57 ఏళ్లలోపు ఉండాలి.

ఎంపిక విధానం: ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ, టీచింగ్ స్కిల్స్ మూల్యాంకనం, కంప్యూటర్ ప్రావీణ్యం ఆధారంగా ఎంపికచేస్తారు.

తెలంగాణ రాష్ట్రంలో పరీక్షా కేంద్రాలు: సికింద్రాబాద్, హైదరాబాద్.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 05.10.2022

పరీక్ష తేది: 05.11.2022, 06.11.2022

ఫలితాల వెల్లడి తేది: 20.11.2022

వెబ్‌సైట్: https://www.awesindia.com/

# ప్రార్థనాంశాలు

## సెప్టెంబర్ 2022

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి - రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యస్‌కె. రహమతుల్లా, అకౌంటెంట్ ట్రైనీ: సహో.డి. సాయి, కేర్ టేకర్: సహో.సంజీవులు

### నార్త్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. పి. ఆనంద్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ - సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ - సహో.డి.రాము
స్టాఫ్ :
కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
ఆదిలాబాద్ -సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో-ఆర్డినేటర్ : మంచిర్యాల - సహో. కె.కిరణ్ కుమార్

**ఐఐటి బాసర:** ఔట్‌గోయింగ్ విద్యార్థుల కొరకు ఫెలోషిప్ ఆరంభించబడినందుకు, పరిచర్యలో దేవుని నడిపింపును బట్టి స్తుతించండి.

కమిటీ మంచిగా పనిచేయునట్లు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** ఇనాగురల్, గాస్పల్ ఈవినింగ్ మంచిగా జరిగినందుకు, డిపిసి-1కు 25 మంది హాజరైనందుకు స్తుతించండి.

జరగనున్న ఇసి, వెన్యూ, స్పీకర్స్, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**కాటారం:** క్రమంగా జరుగుతున్న ఉదయకాల ప్రార్థనలు, బిబియస్, క్యాంపస్ ప్రేయర్, మైక్రోప్రేయర్ సెల్స్, అందరికి మంచి ఆరోగ్యం, భద్రతను బట్టి స్తుతించండి.

జరగనున్న గాస్పల్ ఇవినింగ్స్, గాస్పల్ రిట్రీట్, ఇవాంజలిజం వర్క్‌షాప్, ఇయర్ ప్లాన్ నెరవేర్పు, స్థానిక విద్యార్థులకు ఇబియస్ ఆరంభం కొరకు ప్రార్థించండి.

**గోదావరిఖని:** నూతన గ్రాడ్యుయేట్స్‌కు జరిగిన ఓరియంటేషన్ మరియు యుఇయస్ఐ మినిస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రోగ్రాముకు బట్టి, క్రమంగా ఇజియఫ్ జరుగుతున్నందుకు స్తుతించండి.

జరగనున్న పెద్దపల్లి డివిజన్ డిపిసి, ప్రతి ఆదివారం జరుగుతున్న బిబియస్‌కు విద్యార్థులు క్రమంగా హాజరయ్యేట్లు ప్రార్థించండి.

**ఉట్నూర్:** క్రమంగా, అర్థవంతంగా జరుగుతున్న ఇజియఫ్ బైబిల్ స్టడీస్, జరిగిన గాస్పల్ ఇవినింగ్‌ను స్తుతించండి.

సంఘాలలో చేయబడిన సువార్త పరిచర్య, బ్రదర్ రవి కుటుంబ, ఆర్థిక సమస్యలు, బ్రదర్ పవన్ కాంపిటేటివ్ పరీక్షల నిమిత్తం ప్రార్థించండి.

**బెల్లంపల్లి:** జరిగిన డిపిసికు హాజరైన గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్, స్టాఫ్‌ను బట్టి స్తుతించండి.

ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, బ్రదర్ ప్రేమ్ పిల్లల ఆరోగ్యం, విద్యార్థినీలకు బైబిల్ స్టడీ ఆరంభం, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ ఆరోగ్యం, పరిచర్య, ఉద్యోగాల కొరకు ప్రార్థించండి.

**మంచిర్యాల:** క్రమమైన, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, స్పైకాన్ వెన్యూ, కమిటీ, లోకల్ అరేంజ్‌మెంట్స్ కమిటీని బట్టి స్తుతించండి.

సెప్టెంబర్ 11-13 వరకు జరగనున్న ఇసి, స్పీకర్స్ కొరకు, సీనియర్ గ్రాడ్యుయేట్స్ ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**నిర్మల్:** సిస్టర్ నళిని దయాకర్‌కు దేవుడనుగ్రహించిన

పాపను బట్టి, కొరిటికల్‌లో ఇబియస్ ఆరంభాన్ని బట్టి స్తుతించండి.

కొరిటికల్‌లో ఇబియస్ ఆరంభం, జరగనున్న ఇసి, స్పీకర్స్, వెన్యూ, మంచి వాతావరణం కొరకు ప్రార్థించండి.

## సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్ : సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్స్ : హైదరాబాద్ - సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి - సహో. జి. జోషి
స్టాఫ్ :
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ -సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
- సహో.సి.హెచ్. ప్రభాకర్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ : వికారాబాద్ - సహో.బి.రామకృష్ణ

**సనత్‌నగర్:** జరిగిన ఇనాగురల్ మరియు ఈ సం॥ నూతన కమిటీని బట్టి స్తుతించండి.

ఇయర్ ప్లాన్ నెరవేర్పు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** జోన్ బైఫర్‌కేట్ అయినందుకు, ఇయు ఇనాగురల్‌ను బట్టి స్తుతించండి.

ఇయర్ ప్లాన్ నెరేవర్పు, ఇబియస్, బిబియస్, ఇజియఫ్‌లు క్రమంగా జరుగునట్లు, జేఎన్‌టీయూలో సువార్త వ్యతిరేకతలు తొలగిపోవునట్లు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** దేవుని నడిపింపు, కాపుదల, నూతన కమిటీ, జరిగిన ఇనాగురల్, డాక్ట్రిన్ సెషన్స్‌కు హాజరైన 7గురు గ్రాడ్యుయేట్స్ బట్టి స్తుతించండి.

పరిచర్యలో దేవుని నడిపింపు. సహకారం, సౌవార్తీకరణ, బిబియస్, ఇబియస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ ఉద్యోగాలు మరియు భవిష్యత్తు, అందరికి మంచి ఆరోగ్యం, బైబిల్ స్టడీస్, డాక్ట్రిన్స్, డివోషన్స్, ప్రాక్టికల్ టాక్స్ తీసుకోగలిగే విధంగా గ్రాడ్యుయేట్స్ ఎదుగునట్లు, ఉదయకాల ప్రార్థనలు, చైన్ ప్రార్థనలు, ప్రేయర్ వాక్స్, ఉపవాస ప్రార్థనలు, రాత్రి ప్రార్థనలు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**మోతినగర్:** ఆగస్టు 5న మంచిగా జరిగిన గాస్పల్ ఈవినింగ్, 11మంది విద్యార్థులు మరియు 4గురు విద్యార్థినీలు ప్రభువునంగీకరించినందుకు స్తుతించండి.

అంగీకరించిన వారి ఫాలోఅప్ కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, పరిచర్యలో విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్ చొరవ తీసుకునేటట్లు, ఇజియఫ్, బిబియస్, ఇబియస్‌లు అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**ఖైరతాబాద్:** నూతన ఇయు, ఇజియఫ్ కమిటీ ఏర్పాటు, జరిగిన ఇనాగురల్, విద్యార్థినీల గాస్పల్ మీటింగ్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల గాస్పల్ మీటింగ్, పరిచర్యలో నమ్మకంగా ముందుకు సాగునట్లు, విద్యార్థినీల ఇబియస్, బిబియస్‌లు ఫిజికల్‌గా ఆరంభించునట్లు, ఇసికి విద్యార్థుల సిద్ధపాటు కొరకు ప్రార్థించండి.

**నాచారం:** ఇంతవరకు అందరికి దేవుని కాపుదల, విద్యార్థినీల గాస్పల్ ఈవినింగ్ మంచి జరిగినందుకు స్తుతించండి.

విద్యార్థినీల ఫాలోఅప్, విద్యార్థుల గాస్పల్ ఈవినింగ్ కొరకు ప్రార్థించండి.

**ఎల్‌బి నగర్:** గాస్పల్ మీటింగ్స్ మంచిగా జరగడానికి దేవుని సహాయం, అంగీకరించిన 16 మంది విద్యార్థులను బట్టి స్తుతించండి.

అంగీకరించిన వారు ప్రభువులో స్థిరపడునట్లు, జరగనున్న ఇసి, బిలీవర్స్ రిట్రీట్, ఆర్థిక అవసరాలు, క్రమంగా స్టేట్‌కు, నేషనల్‌కు కాంట్రిబ్యూషన్స్ పంపించునట్లు ప్రార్థించండి.

**సన్‌సిటీ జోన్:** అందరి కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

సిస్టర్స్ శారద, ఆషాల సుఖప్రసవం, బ్రదర్ సుబ్బారావు భవిష్యత్తు మరియు పీహెచ్‌డీ వైవా, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన తన తండ్రి ఆరోగ్యం కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ బ్రదర్స్ శాంతరాజ్, అఖిల్, శ్రీకాంత్, నోయల్, శేషి రెడ్డి, సిస్టర్ ఆనందిల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**ఉప్పల్:** 3 గాస్పల్ ఈవినింగ్స్‌ను నిర్వహించినందుకు, 59 మంది విద్యార్థులు హాజరవ్వగా 26 మంది రక్షణ పొందినందుకు స్తుతించండి.

రక్షణ పొందిన వారి ఫాలోఅప్, ఇసికి 10 మంది విద్యార్థులను సిద్ధపరచునట్లు, 3 ఇబియస్ సెల్స్ (బాయ్స్-1, గర్ల్స్-2) ఆరంభం, బ్రదర్ నాగుకు హైదరాబాద్‌లో జాబ్, బ్రదర్ ప్రవీణ్ తండ్రికి ఆరోగ్యం, సిస్టర్ శోభాదేవికి బిపి మరియు షుగర్ కంట్రోల్

అవునట్లు, కిడ్నీ స్టోన్స్ నుండి బ్రదర్ సుదర్శన్‌కు స్వస్థత, గ్రాడ్యుయేట్స్ పిల్లల ఆరోగ్యాల కొరకు ప్రార్థించండి.

**దిల్‌సుఖ్‌నగర్:** సిస్టర్ ఉమా రాజశేఖర్ ట్రాన్స్‌ఫర్, బాప్టిస్ట్ చర్చిలో ఇయు సండే నిర్వహించినందుకు స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, నూతన ఇజియఫ్ కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** దేవుని కాపుదల మరియు భద్రత, జరిగిన డిటి, బెట్టి పరీక్షా ఫలితాల్ని బట్టి స్తుతించండి.

ఇబియస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్, సిస్టర్ దీపా ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**వనస్థలిపురం:** ఇంతవరకు దేవుని నడిపింపు, క్రమంగా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

బివిన్ రెడ్డి, పనామ, బిసి హాస్టల్స్‌లో గాస్పల్ ఈవినింగ్స్, బివిన్ రెడ్డి, బిసి హాస్టల్స్‌లో ఇబియస్ ఆరంభం, స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్, వివిధ సంఘాల్లోని నామకార్థ క్రైస్తవ విద్యార్థులను రీచ్ అగునట్లు, రెగ్యులర్‌గా బిబియస్ జరుగునట్లు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యకు అర్థవంతమైన సమయాన్ని ఇచ్చునట్లు ప్రార్థించండి.

**మల్కాజ్‌గిరి:** ఇజియఫ్, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు, ఇనాగురల్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

విద్యార్థుల ఇబియస్, విద్యార్థినీల పరిచర్య, హెచ్‌బి కాలనీ, నెరెట్‌మెట్ ప్రాంతాలను రీచ్ అయ్యేటట్లు ప్రార్థించండి.

**కొంపల్లి:** బ్రదర్ ఎఫ్రాయిం కుటుంబ ఆరోగ్యం, జస్టిన్ రాయ్ పరీక్షలు మంచిగా రాసినందుకు, ఫీజు చెల్లించినందుకు, బ్రదర్ సతీష్ కుమార్తె అలిస్ క్రిస్టినాకు మంచి ఆరోగ్యం, ఆర్థిక సమస్యలలో దేవుని సహాయం, సిస్టర్ డైసీ రాయ్ ఆరోగ్యం, బ్రదర్ వరప్రసాద్ కుటుంబం 5 సం॥రాల వివాహ జీవితాం పూర్తి, కుమార్తె లేఖనా గ్లోరీ 4వ సం॥లోకి ప్రవేశం, వారికి దేవుని దయ, నమ్మకత్వం, బ్రదర్ యాకూబ్‌కు దేవుని నడిపింపును బట్టి స్తుతించండి.

నిస్సీ షారోన్‌కు నీట్‌లో మంచి ర్యాంక్, ఎఎఫ్‌యంసిలో సీటు, ఆరోగ్యం, సోదరుని ఎన్‌డిఎ ప్రిపరేషన్, కుటుంబానికి కాపుదల, బ్రదర్ ఎఫ్రాయిం ఫ్రెంచ్ లాంగ్వేజ్ ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫలితం, గాస్పల్ ఇవినింగ్‌లో రక్షింపబడిన వారికి ఫాలోఅప్, జస్టిన్ రాయ్ పరీక్ష ఫలితాలు, కుటుంబ ఆరోగ్యం, బ్రదర్ సతీష్ గ్రూప్స్ ప్రిపరేషన్, కుటుంబం, సిస్టర్ డైసీ రాయ్ ఆత్మీయ ఎదుగుదల, నెట్, ఇతర పరీక్షలు రాయడానికి, బ్రదర్ వరప్రసాద్ కుమార్తె లేఖనా గ్లోరీ స్కూల్ వెళుతున్నప్పుడు దేవుడు సహాయం, మంచి జ్ఞానం, కుటుంబం ఆత్మీయ ఎదుగుదల, పని స్థలంలో దేవుని సహాయం, జ్వరంతో బాధపడుతున్న బ్రదర్ యాకూబ్ కుమారుడు జాన్‌కు స్వస్థత నిమిత్తం ప్రార్థించండి.

**మేడ్చల్:** జరిగిన నాలుగు గాస్పల్ ఇవినింగ్స్, అందరకి దేవుని కాపుదలను బిట్టి స్తుతించండి.

## ఈస్ట్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఖమ్మం - సహో. రవి**
**వరంగల్ - సహో. రామకృష్ణ**
**స్టాఫ్ :**
**వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం - సహో.పి.నాగేశ్వరరావు**

**కల్లూరు:** ఇంతవరకు జరిగిన బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

నూతన గ్రాడ్యుయేట్ ఫ్యామిలీ రాక కొరకు ప్రార్థించండి.

**పాల్వంచ:** నూతన ఇయు కమిటీ ఏర్పాటు, ఇయర్ ప్లాన్‌లో దేవుని నడిపింపు, క్రమంగా జరుగుతున్న ఇజియఫ్, కమిటీ మంచిగా పనిచేస్తున్నందుకు స్తుతించండి.

కమిటీ మెంబర్స్ చదువు, ఆత్మీయ జీవితం, బాధ్యతల నేరవేర్పు, ఔట్‌రీచ్ సెంటర్స్‌లో బైబిల్ స్టడీస్ ఆరంభం, గ్రాడ్యుయేట్స్ కుటుంబమును, పరిచర్యను, ఉద్యోగమును బాలెన్స్ చేసుకొనునట్లు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ అందరి చొరవ కొరకు ప్రార్థించండి.కొరకు ప్రార్థించండి.

**బోనకల్:** ఇంతవరకు దేవుని నడిపింపు మరియు భద్రతను బట్టి స్తుతించండి.

విద్యార్థి పరిచర్య పట్ల భారం కలిగిన గ్రాడ్యుయేట్స్ కాంటాక్ట్స్ కొరకు, బ్రదర్ తిమోతి వివాహమునకు సిద్ధపాటు, నూతన బైబిల్ స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**ఖమ్మం:** ఇజియఫ్ కమిటీ ఓరియంటేషన్, నూతనంగా

వచ్చిన బ్రదర్ సత్యనారాయణ కుటుంబాన్ని బట్టి, స్టేట్ ప్రేయర్ డేకు హాజరైన ఒక గ్రాడ్యుయేట్, 3గురు విద్యార్థులు, నూతన ఇయు కమిటీని బట్టి స్తుతించండి.

నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్, ఇయు, ఇజియఫ్ పరిచర్య, ఆత్మీయ ఎదుగుదల, గాస్పల్ ఇవినింగ్స్, అందరి ఆరోగ్యం, కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధపడుతున్న వారి నిమిత్తం, పరీక్షా ఫలితాల కొరకు ప్రార్థించండి.

**పాల్వంచ:** క్రమంగా జరుగుతున్న ఇజియఫ్, కమిటీ మంచిగా పనిచేస్తున్నందుకు స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్ కుటుంబమును, పరిచర్యను, ఉద్యోగమును బాలెన్స్ చేసుకొనునట్లు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ అందరి చొరవ కొరకు ప్రార్థించండి.

**అశ్వరావుపేట:** ఇంతవరకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ ఆరంభం, కొత్తగా గ్రాడ్యుయేట్స్ వచ్చులాగున ప్రార్థించండి.

**మధిర:** క్షేమంగా విద్యార్థులు ఎస్‌సి, బిసి హాస్టల్స్‌కు తిరిగి వచ్చినందుకు స్తుతించండి. బ్రదర్ ప్రసన్న ప్రొబేషన్ డిక్లేర్‌యైనందుకు, దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

గవర్నమెంట్ ఎగ్జామ్స్‌కు సిద్ధపడుతున్న కిరణ్, చందు, ప్రేమ్‌ల నిమిత్తం, నూతన గ్రాడ్యుయేట్ కుటుంబం కొరకు ప్రార్థించండి.

**వరంగల్:** నూతన ఇయు కమిటీ, ఇయర్ ప్లాన్, నిట్ వరంగల్‌లో బ్రదర్ బ్రహ్మరాజుకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రమోషన్ వచ్చినందుకు స్తుతించండి.

కమిటీ మెంబర్స్ భారంతో పనిచేయునట్లు, సెప్టెంబర్‌లో జరగనున్న ఇసి, గ్రాడ్యుయేట్స్ మరియు స్టూడెంట్స్ అందరి కొరకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. బి. విజయ్ కుమార్
మెదక్ – సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్ :
సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి–సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి

**నిజామాబాద్ జోన్–2:** నూతన ఇయు కమిటీ, జరిగిన ఇనాగురల్‌ను బట్టి స్తుతించండి.

ఇబియస్, బిబియస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, ఎరియా వైజ్ మినిస్ట్రీ, కానిస్టేబుల్ ఎగ్జామ్స్‌కు సిద్ధపడుతున్న బ్రదర్స్ రంజిత్, విల్సన్, సొలొమోన్‌ల కొరకు, స్టాఫ్ బ్రదర్ నాగరాజు కుటుంబం కొరకు, యల్‌టికి విద్యార్థుల సిద్ధపాటు నిమిత్తం ప్రార్థించండి.

**పఠాన్‌చెరు:** మూడు ప్రాంతాలలో గాస్పల్ ఈవినింగ్స్ మంచిగా జరిగినందుకు, జరుగుచున్న ఫాలోఅప్స్, అందరికి మంచి ఆరోగ్యంను బట్టి స్తుతించండి.

ఇసికి హాజరైన 44 మంది విద్యార్థులు, 23 మంది విద్యార్థినీల కొరకు, యంపిసిల కొరకు, ఫ్యామిలీస్ ప్రతినెల ఉపవాస ప్రార్థనకు క్రమంగా హాజరగునట్లు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** ఇసికి హాజరైన 9 మంది విద్యార్థులు, బ్రదర్ సొలొమోన్ మరియు సిస్టర్ విక్టోరియా కుటుంబానికి 10 సం॥రాల తర్వాత దేవుడు బిడ్డను అనుగ్రహించినందుకు, ఇయర్ ప్లాన్‌ను బట్టి స్తుతించండి.

ఇసి ఫాలోఅప్, గ్రూప్–1కు సిద్ధపడుతున్న సిస్టర్స్ హేమ, బ్లెస్సీ, అవివాహిత గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్ :
మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: నల్గొండ – సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**హాలియా:** స్థానిక స్టూడెంట్ కాంటాక్ట్ చరణ్, ఇయర్ ప్లాన్, రెగ్యులర్ ప్రేయర్ వాక్స్‌ను బట్టి స్తుతించండి.

రెగ్యులర్ బైబిల్ స్టడీస్ కొరకు, కొత్త స్టూడెంట్ కంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** ఫ్రెండ్‌షిప్ డే ప్రోగ్రాం మంచిగా జరిగినందుకు, బ్రదర్ గోవిందరాజు కుటుంబం ఇజియఫ్‌కు కొత్తగా వచ్చినందుకు స్తుతించండి.

విద్యార్థుల చదువు, పరిచర్య, ఆత్మీయ జీవితం, ఇవాంజలిస్టిక్ ప్రోగ్రామ్స్, గ్రాడ్యుయేట్స్ పిల్లల చదువు, ఆత్మీయ జీవితం కొరకు ప్రార్థించండి.

**నల్గొండ:** ఇనాగురల్ మంచిగా జరిగినందుకు, ఎంజీయూ గర్ల్స్ హాస్టల్ బైబిల్ స్టడీస్ మంచిగా జరుగుతున్నందుకు స్తుతించండి.

బ్రదర్స్ రమేష్, బాబురావుల పిల్లల చదువు మరియు పరీక్షలు, వారి ఆత్మీయ జీవితం కొరకు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** ఇంతవరకు జరిగిన పరిచర్య, జరిగిన ఉపవాస ప్రార్థన, మఠంపల్లి, అమరవరంలో జరిగిన గాస్పల్ ఈవినింగ్స్, స్టేట్ ప్రేయర్ డే, డిపిసి–1కు హాజరైన వారిని బట్టి, పర్సనల్ ఇవాంజలిజం ప్రోగ్రాం, జరుగుతున్న ఇబియస్, బిబియస్, ఇజియఫ్, కంబైన్డ్ గ్యాదరింగ్, ప్రేయర్ వాక్స్, యంపిసిలు, ఉపవాస ప్రార్థనలను బట్టి స్తుతించండి.

జరగనున్న పరిచర్య, ఇసికి వెన్యూ, ఏర్పాట్లు, అందరు ఆత్మీయంగా ఎదిగి పరిచర్యలో బలపడునట్లు, విద్యార్థుల పరీక్షలు, కెరీర్ నిమిత్తం ప్రార్థించండి.

**కోదాడ:** జరిగిన ఇనాగురల్, అందరికి మంచి ఆరోగ్యం, కొత్తగా వచ్చిన గ్రాడ్యుయేట్ బ్రదర్ సుధాకర్ కుటుంబాన్ని బట్టి స్తుతించండి.

గాస్పల్ ఈవినింగ్స్ కొరకు, విజన్ కలిగి అందరు పరిచర్య చేయునట్లు, బైబిల్ స్టడీస్, యంపిసిలు క్రమంగా అర్థవంతంగా జరుగునట్లు, అందరు పాల్గొనేటట్లు, బ్రదర్స్ జోసఫ్, ప్రవీణ్ వివాహాలు, బ్రదర్స్ జాషువ, జోనాతన్, సిస్టర్ మాధురిల భవిష్యత్తు, బ్రదర్ ఆడం చేయి ఫ్రాక్చర్ నుండి త్వరగా కోలుకునేటట్లు, కొత్తగా విద్యార్థినీ విద్యార్థులు పరిచర్యకు చేర్చబడునట్లు ప్రార్థించండి.

**భువనగిరి:** విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్‌కు దేవుని కాపుదల మరియు భద్రతను బట్టి స్తుతించండి.

భువనగిరి, ఆలేర్‌లో బైబిల్ స్టడీస్ ఆరంభం, ఇయర్ ప్లాన్, ఇబియస్, బిబియస్, యంపిలు అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల చదువు మరియు ఆత్మీయ ఎదుగుదల. స్థానిక విద్యార్థులు లభించునట్లు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు మరియు వివాహాలు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యను, ఉద్యోగమును బాలెన్స్ చేసుకొనునట్లు, వారి ఆర్థిక అవసరాలు, పిల్లల చదువు మరియు ఆత్మీయ ఎదుగుదల, కృప, గ్రేస్‌ల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

## UNIP CELL PRASING AND PRAYER POINTS

1. Praise God for the envisioning program conducted by the Neighbors cell on 25th August for 20 people in the Telangana state.
2. Pray for the International students ministry to pick up in pockets like Hyderabad and Warangal.

## ADOPTED STATES

Please pray for the ministry in the two adopted states of UESI-TS, Jharkhand and Bihar.

* * * * * * * * *



### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

అక్టోబర్ నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు సెప్టెంబర్ 10వ తారీఖు లోపల ఇ.యు., ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.

# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన యుఇయస్ఐ-టియస్ కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

"వాక్యోపదేశము పొందువాడు ఉపదేశించువానికి మంచి పదార్థములన్నిటిలో భాగమియ్యవలెను. మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమివిత్తునో ఆ పంటనే కోయును" (గలతీ 6:9-10). విశ్వాసులంగా మనం సహవాసంలో ఉండడానికి పిలువబడ్డాం. ఒక సహవాసానికి చెందినవారమైన మనం చాలా విషయాలలో ఒకే విధంగా ఉంటాం. మన అందరికి విశ్వాసం ఒక్కటే, మన ప్రభువు ఒక్కడే, వాక్యం ఒక్కటే, మన గమ్యం ఒక్కటే, మన గురి ఒక్కటే, మన నిరీక్షణ ఒక్కటే, మన ఆలోచన విధానం వాక్య ప్రభావం కలిగియంటుంది. "దేవుని సేవ చేసేవారికి, దేవుని వాక్యం పంచుకొనే వారికి విశ్వాసులు కూడా మంచి పదార్థములన్నిటిని పంచుకోవాలి" అని ఈ వాక్య భాగంలో పౌలు ఉపదేశిస్తున్నాడు. వాక్య బోధ నుండి మంచి లాభం పొందిన మనం బోధకులను పట్టించుకోకుండా, వారి అవసరాను గురించి ఆలోచించకుండా ఉండే అవకాశముంది, మనం వారి గురించి ఆలోచించడం, వారిని సంతోషంగా ఘనపరచడం, గౌరవించడం, ఉదార స్వభావంతో చేర్చుకోవడం మన బాధ్యత. మన సంపదను రెండు రకాలుగా వాడొచ్చు. ఒకటి, శరీరేచ్ఛ కొరకు. రెండవది, నిత్య జీవము కొరకు. మొదట దాని ఫలితం క్షయం, రెండవ దాని ఫలితం నిత్య జీవం. మన సంపదను ఎక్కడ వెచ్చిస్తున్నాం? ఎలా వెచ్చిస్తున్నాం? "మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమివిత్తునో ఆ పంటనే కోయును." "తను పోగొట్టుకోలేని దానిని పొందటానికి ఉంచుకోలేనిది ఇచ్చేవాడు మూర్ఖుడు కాదు" అని జిమ్ ఎలియట్ అన్నాడు.

దేవుడు మనలను మెండుగా దీవించును గాక.

**ప్రశ్న:** మా ఇజియఫ్ అకౌంట్‌లో బ్యాలెన్స్ **'జీరో'** చేయాలని అనుకొంటున్నాం, ఎక్కడ అవసరత ఉంది?
**జవాబు:** మీ ఇజియఫ్ అకౌంట్ బ్యాలెన్స్‌ను **'జీరో'** చేసి, స్టడీ సెంటర్ పనుల నిమిత్తం లేక ఆగష్టు మాసంలో ఉన్న కొరత నిమిత్తం పంపగలరు.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. ఫేజ్-2 స్టాఫ్ హెల్త్ ఇన్సూరెన్స్ చెల్లించగలిగిన దానిని బట్టి
3. చక్కగా జరిగిన నేషనల్ ఏజియంఆర్‌ను బట్టి

**ప్రార్థించండి**

1. స్టడీ సెంటర్ ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తవడం కొరకు
2. స్టడీ సెంటర్‌కు అవసరమైన 'మల్టీ పంక్షన్' ప్రింటర్ నిమిత్తం కావలసిన రూ. 2 లక్షల కొరకు
3. గత రెండు మాసాల కొరత మొత్తం రూ. 2,88,434/- తీర్చబడులాగున
4. స్టేట్ కౌన్సిల్‌లో తీర్మానించిన రీతిగా, ఆగష్టు నెల నుండి పెరిగిన రాష్ట్ర బడ్జెట్ నెలకు రూ. 9.7 లక్షల కొరకు
5. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా అన్ని ఇజియఫ్స్ కాంట్రిబ్యూషన్ పెంచులాగున

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 9.7 Lacs. | | | |
|---|---|---|---|
| Aug-22 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 6,20,834.00 | Field Staff Salary | 3,31,839.50 |
| Staff Support | 49,500.00 | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,66,842.00 |
| | | Office Staff Salaries | 63,858.44 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 43,908.53 |
| | | Staff Health Insurance Phase - II | 51,444.00 |
| Current Deficit | 2,88,434.53 | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Gratuity Fund | 16,135.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Staff Training(National) | 18,000.00 |
| | | Audit Fee | 8,000.00 |
| | | Repairs & Maintenance | 7,524.72 |
| | | Previous Deficit | 189216.34 |
| **Total** | **9,58,768.53** | **Total** | **958768.53** |
| OTHER FUNDS | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 1,98,450.00 | UESI | 1,98,450.00 |

# శ్రమలు

కష్టాల ఒత్తిడికి
ఓర్పు పుట్టుకొస్తూ ఉంటుంది
విశ్వాసం కొలిమిలో
పడిన ప్రతిసారీ
జీవితం సరికొత్త రూపాన్ని
సంతరించుకుంటూ ఉంటుంది

కలవరాల వానే
సమాధానాన్ని పూయిస్తూ ఉంటుంది
భయాల చీకటిలోనే
నిబ్బరం ఉదయిస్తూ ఉంటుంది.
నిరాశ తలుపులు తెరచుకోగానే
నిరీక్షణ గాలులు వీస్తూ ఉంటాయి


నేడు దుఃఖంతో తడిసిన
మనసు వస్త్రం
రేపు దగదగా మెరిసే
సంతోష వస్త్రంగా మారుతుంది

ఒంటరితనంలోకి
నెట్టిన శ్రమ
మహొన్నతునికి మరింత
చేరువ చేస్తూ ఉంటుంది.
జీవితంలో ఎగసిన తుఫాను ధాటికి
అపవిత్రతంతా కొట్టుకుపోతూ
ఉంటుంది

విశ్వాస పందెంలో తగిలే
ప్రతికూల గాయాలు
ఆత్మీయ శిఖరాన్ని
అధిరోహించడానికి
బలమైన పాఠాలు నేర్పుతూ ఉంటాయి

శోధన
సమరంలో
సాధించిన విజయాలే
నిత్యత్వంలో జీవకిరీటంతో అలంకరిస్తాయి

– ఆర్. కరుణ్ కుమార్



Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.
(For Private Circulation Only)